ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాతవార్త
సోమవారం 06, నవంబర్ 2023 16 పేజీలు



2 లో..



# ఈ జిల్లానేమన్నా.. కొనేశావా?

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు దాటనియ్యనంటావా?

- రాజకీయాలలో ఇంత అరాచకం తగునా
- చైతన్యవంతమైన ఖమ్మం వీరిని క్షమిస్తుందా
- జిల్లాలో కరటక దమనకుల పీడ విరగడైంది
- ప్రభుత్వ విజన్ - అజయ్ మిషన్ కలయికతో ఖమ్మం అభివృద్ధి
- పువ్వాడను గెలిపించండి.. పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడు
- తుమ్మ పొందల జోలికెళితే ముళ్లు గుచ్చుకుంటాయి జాగ్రత్త
- ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

మీ జిల్లాలో ఓ అర్భకుడు మాట్లాడుతున్నాడు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు దాటనివ్వడట... నువ్వేమన్నా జిల్లాను గుత్తా తీసుకున్నావా.. ఇంతటి దురహంకారాన్ని చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా ప్రజలు సహిస్తారా అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాజకీయాలలో



# సింగరేణి తెలంగాణ సొత్తు

- కేసీఆర్ ఫేస్ చూసి వనమాకు ఓట్లు వేయండి
- కాంగ్రెస్ నాయకుల వల్లే కేంద్రానికి వాటా
- పార్టీల నడవడికలు గమనించాలి... పరిణితితో ఓటు వేయాలి
- 130 సంవత్సరాల చరిత్ర ఉన్న సింగరేణి కాంగ్రెస్ హయాంలో అప్పులపాలైంది
- పోడు పట్టాదారులకు రైతుబంధు, రైతుబీమా అమలు చేస్తున్నాం
- మరోసారి వనమాను ఆదరించండి... ఆశీర్వదించండి
- కొత్తగూడెం ప్రజా ఆశీర్వాద సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

2లో...







## కేసీఆర్ వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త:

ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం చేరుకున్న సీఎం కేసీఆర్ ప్రయాణించే ప్రగతిపథం వాహనాన్ని ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనం మొత్తాన్ని పరిశీలన చేశారు. ఎన్నికల పరిశీలన అధికారి రాకేష్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.

## పూజకు పనికిరాని పువ్వు పువ్వాడ

- నాలుగు పార్టీలు మారి.. తండ్రిని అప్రతిష్ట పాలు చేశావ్
- కేసీఆర్ మూడు నెలలు బతిమిలాడితే వెళ్లాను
- నీకు మంత్రి పదవి ఎలా వచ్చిందో బాబుని అడుగు
- కేసీఆర్ వ్యాఖ్యలపై తుమ్మల కౌంటర్

2లో...



ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 5:

మంత్రి పువ్వాడ నాలుగు పార్టీలు మారి తండ్రిని కూడా అప్రతిష్ట పాలు చేశాడన్న సంగతి మరచిపోవద్దని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు.

## తెలంగాణ సీపీఎం అభ్యర్థుల జాబితా రిలీజ్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుంచి పోటీ

16లో...

# ఈ జిల్లానేమన్నా కొనేశావా?

(మొదటి పేజీ తరువాయి..)

ఇంతటి అరాచకం తగదని హితవు పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో కరటక దమనకుల పీడను వదిలించుకున్నామని ఇప్పుడు జిల్లా బ్రహ్మాండంగా ఉండబోతుందని అన్నారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్ మీద ఓడిపోయి మూలన కూర్చుంటే తీసుకొచ్చి మంత్రిని చేసినందుకు ఒకాయన పార్టీకి గుండు సున్నా చూపాడని అటువంటి నాయకుడు నాకు మంత్రి పదవి ఇప్పించానని చెబుతుండటాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. అటువంటి తుమ్మ పొదలు కావాలో పూలలో పెట్టుకొని చూసుకునే పువ్వాడ అజయ్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు ఇరుకు సందుల్లో కంపు కొట్టిన ఖమ్మం ఈనాడు ఇంత అభివృద్ధిని చూస్తుండటం వెనుక ప్రభుత్వ విజన్..మంత్రి అజయ్ మిషన్ పాత్రను గుర్తెరగాలని కోరారు.గతంలో గోళ్ళపాడు కంపు, వికారమైన లకారం చెరువులకు నిలయమైన ఖమ్మం నేడు పచ్చని పార్కులతో, ధగధగలాడే లైట్లతో సుందరంగా తీర్చిదిద్దాడని మంత్రి అజయ్‌కుమార్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ అభివృద్ధి అంతా ఒక్క రోజులో జరిగింది కాదని, వాడవాడలా పువ్వాడ కార్యక్రమం ద్వారా సైకిల్‌పై తిరిగి సమస్యలు గుర్తించడంలో అజయ్‌కుమార్ చేసిన కృషే ఇంతటి అభివృద్ధికి కారణమన్నారు.నాలుగు వందల కిలో మీటర్లు ఉన్న రహదారులను 15 వందల కిలో మీటర్లుగా మార్చడంలో అజయ్‌కుమార్ కృషిని అభినందించారు. మంత్రిగా తనకు దక్కిన రవాణాశాఖను వినియోగించుకొని ఖమ్మంలో హైటెక్ బస్టాండ్ నిర్మించుకోవడంతో పాటు బ్రహ్మాండమైన ఆర్టీసీ కళ్యాణ మండపాన్ని నిర్మించాడని ప్రశంసించారు. ధంసలాపురం బ్రిడ్జి పూర్తి చేసుకోవటంతో పాటు ప్రస్తుతం మున్నేరు తీగల బ్రిడ్జి కోసమై పట్టుబట్టి నిధులు తెచ్చుకున్నాడని గుర్తు చేశారు. ఒకనాడు నీటి ట్యాంకర్లకు నిలయమైన ఖమ్మంలో 75 వేల మంచినీటి కుళాయిలు ఒక్క రూపాయితో ఇచ్చుకోగలిగమని స్వరాష్ట్రంలో ఇంతకన్నా గొప్ప ఏముందని అన్నారు. ఐటి హబ్‌తో పాటు ఖమ్మంలో మెడికల్ కళాశాల కోసం పోరాడి మరీ సాధించుకున్నాడని అన్నారు.

ఒకప్పుడు మట్టి రోడ్లకు నిలయమైన రఘునాథపాలెం మండలంలో నేడు ఒక్కటంటే ఒకటి మట్టి రోడ్డు లేకుండా అంతర్గత రోడ్లు పూర్తిచేసుకోవడం ప్రశంసనీయమన్నారు. కళ్ళముందే ఖమ్మంను ఇంత సుందరంగా తీర్చిదిద్దిన స్థానిక శాసనసభ్యులు అజయ్‌కుమార్‌ను మళ్లీ గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధిని కొనసాగించుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రజలు పువ్వుల్లో పెట్టుకొని చూసుకునే పువ్వాడ అజయ్‌కుమార్‌ను వదులుకొని తుమ్మ పొదల వైపు వెళితే ముళ్లు గుచ్చుకోవడం ఖాయమని ఆయన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపై సెటైర్లు విసిరారు. సభలో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, రాములు నాయక్, వైరా, మధిర బీఆర్ఎస్ అభ్యర్థులు బానోత్ మదలాల్, లింగాల కమల్‌రాజు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు.

# సింగరేణి తెలంగాణ సొత్తు

**కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయం, ప్రజలు పడుతున్న గోస, కష్టాలు, ఆంధ్రాపాలకుల దౌర్జన్యాలను చూసి ప్రజల కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజల కోసమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో వచ్చి మాయమాటలు చెప్పి మోసం చేసే పార్టీల నడవడికలను గమనించాలని, పరిగణతితో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఎవరు అధికారంలోకి వస్తే తమకు మరింత మేలులు జరుగుతాయో మరోసారి ఆలోచించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని, అన్నింటిని ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. నిరుపేద కుటుంబాల్లో ఆనందం నింపేందుకు కల్యాణలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టామని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకుఈ పథకాన్ని చేపట్టలేదని, మనం ప్రారంభించిన తర్వాతనే ఇతర రాష్ట్రాలు మన పథకాలనుకాపీ కొట్టి వారి వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ వస్తే నీళ్లుఉండవు, కరెంట్ ఉండవు, ఉద్యోగాలు ఉండవు, ప్రజలు ఆకలితో చచ్చుడే అని చెప్పిన వారి మాటలను తిప్పికొట్టేలా బంగారు తెలంగాణ వైపు ఒడిఒడిగా అడుగులు వేస్తున్నామని అన్నారు. 130 సంవత్సరాల చరిత్ర ఉన్న సింగరేణి ఆస్తి కాంగ్రెస్ హయాంలో అప్పులు చేసి చెల్లించడంలో వైఫల్యం చెందిందని, సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సింగరేణి సంస్తను నిలువునా నట్టేటా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే కేంద్రానికి 49 శాతం వాటా దక్కిందని, లేకపోతే అసలు కేంద్రానికి ఎందుకు వాటా ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాకనే సింగరేణి పురోగాభివృద్ధి చెందిందని, రూ.2100 కోట్ల లాబాల బాటలో సింగరేణి పయనిస్తోందని అన్నారు. కాంగ్రెస్ డిపెండెంట్ ఉద్యోగాలను పోగొట్టి కార్మికులకు తీరని అన్యాయం చేస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కారుణ్య నియామకాల పేరుతో తండ్రీ కొడుకుల ఉద్యోగాలను పునరుద్ధరించి మరలా వారసులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. కొత్తగూడెం నీళ్ల కొరత ఉండేదని, కానీ ఇప్పుడు పుష్కలంగా నీటిని అందిస్తున్నామని, మారుమూల గిరిజన గ్రామాలు, తండాలు, గూడెల్లో మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. చేతిపంపులు, వీధి కుళాయిల వద్ద బిందెలు పట్టుకొని మహిళలు కష్టపడకూడదనే ఉద్దేశంతోనే ఇంటింటికీ నల్లా నీటిని అందిస్తున్నామన్నారు. కొత్తగూడెంలో జీవోనంబర్ 76 ద్వారా ఆస్తుల క్రమబద్ధీకరణ పట్టాలు అందించామని, పోడు పట్టాదారులకు రైతుబంధుతో పాటు రైతుబీమా సౌకర్యాన్ని కూడా కల్పించామని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పోడు దారులందరికీ న్యాయం చేశామని అన్నారు. రైతులకు రైతుబంధు, దళితులకు దళితబంధు పథకాలు చారిత్రాత్మకంగా అమలు చేస్తున్నామని అన్నారు. కుల వృత్తులకు మరింత గౌరవం దక్కేలా వారికి ఆర్థికంగా చేయూతను అందిస్తున్నామని, అర్హులైన ప్రతీ ఒక్క లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ పార్టీలను నమ్మవద్దని, తెలంగాణ ప్రజల కోసమే పుట్టిన బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.

**– కేసీఆర్ ఫేస్ చూసి వనమాకు ఓట్లు వేయండి**

ఏ నాడూ తన స్వార్థం కోసం, తనకోసం, తన కుటుంబ కోసం కాకుండా నియోజకవర్గ ప్రజలు, వారి అభివృద్ధి కోసమే పాటుపడే మంచి మనిషి వనమా వెంకటేశ్వరరావు అని, కేసీఆర్‌ను చూసి ప్రజలు వనమాకు ఓట్లు వేయాలని సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో ఆయన పోటీ చేయనని చెప్పినా నేనే ఉండమని చెప్పాను. కేసీఆర్‌ను చేసి వనమాకు ఓటు వేయాలని అన్నారు. చక్కటి వ్యక్తి, మంచి మనిషి, నియోజకవర్గానికి ఏం కావాలో తపనపడతారు. నా దగ్గరికి ఎన్నోసార్లు వచ్చారు. ఏ ఒక్క టైంలో కూడా ఆయన కుటుంబం పనికానీ, వ్యక్తిగతం పనికానీ అడగలేదు. ఎప్పుడైనా సరే నియోజకవర్గ అభివృద్ధి కోసమే పాటుపడ్డారు. అటువంటి వ్యక్తి కొనసాగితే కొత్తగూడెం బాగుపడుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. నేనే కొత్తగూడెం ఐదారుసార్లు వస్తాను.. ఇక్కడ సమీక్ష చేద్దాం.. ఏమేం కావాలో చర్చించుకొని ముందుకు సాగుదాం. వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ పది సంవత్సరంలో ఏ ఒక్క రోజు కూడా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించలేదు. చిన్న ఉద్యోగులను కూడా ఆదరించాము. ఇండియాలోనే మొట్టమొదటి సారి పీఆర్సీ ఇచ్చి దానికి సమానంగా 30 శాతం పెంచామన్నారు. సింగరేణిని కూడా మరింత ముందుకు తీసుకెళ్తున్నాం. అన్ని విషయాలను సమాలోచన చేసుకొని ఓట్లు వేయండి. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం. కొత్తగూడెం పట్టణానికి కనీసం రెండు డజన్ల సార్లు వచ్చాను. ఆనాడు ఉద్యమంలో నాతో పాటు కలిసి పనిచేసిన సహోదరులు ఉన్నారు. ఆ ఉప్పెనను చూసి దేశ రాజకీయాలు అన్ని మనకు మద్దతుగా నిలిచాయి. 34 పార్టీలు మనకు ఏకగ్రీవంగా సపోర్టు చేశాయి. వచ్చిన తెలంగాణను కడుపు కట్టుకొని, నోరు కట్టుకొని కొత్తసంసారం ఎలా చేస్తారో అలా అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల సంక్షేమం కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్‌తో పాటు అన్ని సంక్షేమ పథకాలను చూసి అందరూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ సభ జరుగుతున్న సమయంలో జనం చప్పట్లతో హోరెత్తించారు. వేలాదిగా అభిమానులు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సీఎం సభ సందర్భంగా పట్టణంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ట్రాఫిక్‌ను నిలిపివేసి మళ్లించారు. పట్టణంలో ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ సందర్భంగా గిరిజన కొమ్ము నృత్యాలు, బంజారా మహిళల నృత్యాలు, కోలాట నృత్యాలు అందరినీ అలరించాయి. సీఎం కాన్వాయ్‌కి ముందుగా వీరు నృత్యాలు చేశారు. ఈ ప్రజా ఆశీర్వాద సభలో ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, పార్థసారధి, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోత్ హరిప్రియా నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ, కంచర్ల చంద్రశేఖర్‌రావు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జేవీఎస్ చౌదరి, బీమా శ్రీధర్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూజకు పనికిరాని పువ్వు పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూజకు పనికిరాని పువ్వులాంటి వాడని అన్నారు. ఖమ్మం సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు ధీటుగా స్పందించిన తుమ్మల అటు కేసీఆర్‌పై ఇటు అజయ్‌పై వాగ్బాణాలు సందించారు. వయ్యారి భామలాంటి పువ్వు పూజకు పనికిరాని పువ్వు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. తుమ్మ చెట్టు ముదిరితే నీళ్లు లేకపోయినా బతుకుతుందని అట్టి చెట్టు అరకకు ఉపయోగపడి రైతుకు అన్నం పెట్టడానికి పనికివస్తుందని సూచించారు. తాను ఎమ్మెల్యే హోదాలో ఉన్నప్పుడు ఆరువేల డబుల్‌బెడ్‌రూమ్‌లు తీసుకువచ్చిన సంగతి మర్చిపోవద్దన్నారు. అప్పట్లో మంత్రి జానారెడ్డిని స్వయంగా తీసుకువచ్చి రఘునాథపాలెం మండలాన్ని చేయించాని పేర్కొన్నారు. 1998లో కేసీఆర్‌కు మంత్రి పదవి కేటాయింపులో నా భాగస్వామ్యం ఉందని కావాలంటే ఇప్పటికైనా పారెస్టు మినిస్టర్ పోర్ట్‌పోలియో ఇచ్చిన సమయంలో నీకు ఇష్టం లేకపోతే ట్రాన్స్‌పోర్టు మంత్రి పదవి ఇప్పించానన్న విషయాన్ని చంద్రబాబును అడిగి తెలుసుకోవచ్చన్నారు. మూలన కూర్చుంటే మంత్రి పదవి ఇచ్చాని కేసీఆర్ అనడం విడ్డూరంగా వుందని కాని ఎన్‌టిఆర్, చంద్రబాబు మంత్రి వర్గాల్లో మూడుసార్లు మంత్రినన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు.కేసీఆర్ ప్రతిసారి అబద్దాలు మాట్లాడుతున్న పట్టించుకోనవసరంలేదని, అందరి బతుకులు ప్రజల చేతుల్లో ఉన్నాయన్న సందర్భాన్ని నెమరువేసుకోవాలన్నారు. గుండుసున్నా వున్న గులాబి పార్టీని ఒకస్థాయికి తీసుకువచ్చి నిలబెట్టానని ఈనాడు పలుకుతున్న ప్రగల్భాలు, ప్రేలాపనలు గురువింద సామెతగా వుందన్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఆనాడు కేటీఆర్ ఆదేశిస్తే అజయ్‌కుమార్ నన్ను వెన్నుపోటు పొడిచి ఓడించిన విషయాన్ని ఎలా మరిచిపోతానని వివరించారు. నామా నాగేశ్వరరావు పేరుకే ఎంపి అని అతడిని గౌరవించడం కార్యక్రమాలకు ఎందుకు పిలవడం లేదని నిలదీసారు. పువ్వాడ భూమి పుత్రుడని గొంతు చించుకోవడం కాదని తాను పార్టీలు మారడం వలసవాదని నోటికి వచ్చినట్లు మాట్లాడటం, ఖమ్మంలో బయటి వ్యక్తుల ఆటలు సాగవని ఆరోపణలు చేసేముందు పువ్వాడ నీ భూమి కూనవరమని గుర్తుపెట్టుకోవాలన్నారు.

ఆంధ్రా తెలంగాణాలో కట్టిన ప్రతిప్రాజెక్టులో తన భాగస్వామ్యం వుందని మిడిమిడి జ్ఞానంతో అధికారం వుందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఈ నెల 30వ తేదీనజరిగే ఎన్నికలే గుణపాఠం చెప్తాయన్నారు. రాష్ట్రం విడిపోయే వరకు తెలుగుదేశాన్ని కాపాడే ప్రయత్నం చేశానని కేసీఆర్ మూడు నెలలు బ్రతిమిలాడితేనే ఆ పార్టీలోకి వెళ్ళానని చెప్పారు. ఈసారి నువ్వు ఎచ్చిపచ్చిగా మాట్లాడితే నిన్ను డివిజన్లలో తిరగనివ్వనని పువ్వాడను తుమ్మల హెచ్చరించారు. ఖమ్మం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నాకు రు.116 ఇచ్చి ఓటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.



# తుమ్మల నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెరబోయిన నరసింహారావు సారధ్యంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ఆదివారం డివిజన్‌లో ప్రచారం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తుమ్మూరు రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, నగర బీసీ సెల్ నాయకులు బండారు శ్రీనివాస్, నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కంపూడి నాగభూషణం, డివిజన్ కాంగ్రెస్ నాయకులు అనిశెట్టి గిరి, ఎలగందుల శ్రీనివాసరావు, ఏరువా కృష్ణమూర్తి, కందికొండ శ్రీను, వెంకన్న, కవిరాజ్, ఉపేందర్, డివిజన్ మహిళలు సైదాబీ, లతీఫ్ బి, బీబి, బ్యూల, భారతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తుంది- ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుంది: భట్టి

**ముదిగొండ,నవంబర్ 5, ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పరిపాలనలో పాలించేవాడైన ఉండాలి... లేదంటే ప్రభుత్వాన్ని మెడలు వంచి పని చేయించే ప్రశ్నించేవాడనా ఉండాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. దొరల వద్ద వంగి వంగి దండాలు పెట్టే తాబేదర్‌తో నియోజకవర్గ అభివృద్ధి చెందిందన్నారు. 2వ రోజు ఎన్నికల ప్రచారం ఆదివారం మధిర నియోజకవర్గం, ముదిగొండ మండలం, మల్లన్నపాలెంలో





ప్రారంభించి పమ్మి, చిరుమర్రి, సువర్ణపురం, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో కొనసాగించి గోకినపల్లి గ్రామంలో ముగిస్తారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.... మీ ఓటు రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు వెలుగు నిచ్చేదిగా ఉండాలని కోరారు. ప్రజల సంపదను ప్రజలకు పంచకుండా 10ఏళ్ళ బీఆర్ఎస్ పరిపాలనలో దొరలు పంచుకుతిన్నారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం పేరిట రూ. లక్ష కోట్లు అవినీతికి బీఆర్ఎస్ పాల్పడిన కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి, అక్రమాలు, నాణ్యతకు తిలోదకాలు ఇచ్చినందునే పట్టుమని 10రోజులు కాకముందే కృంగిపోయిందన్నారు. ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రమాణ స్వీకారం రోజున దివంగత ముఖ్యమంత్రి డా॥ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత కరెంటు ఫైలుపై సంతకం పెట్టే ఇచ్చిన మాటను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ప్రకటించిన 6గ్యారంటీలను కూడా అదికారులకు వచ్చిన తొలి 100రోజుల్లోనే అమలు చేస్తామని వెల్లడించారు. 6గ్యారంటీలు అమలు చేయడానికి కావల్సిన బడ్జెట్ ప్రణాళిక, రాబడిపై స్పష్టమైన అవగాహన పరిపాలన అనుభవం తమ పార్టీ నాయకులకు ఉందని చెప్పారు. రాష్ట్ర సంపద ప్రజలందరికి పంచబడాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 6 గ్యారంటీ హామీలను ప్రకటించిందన్నారు. ఏ పార్టీలో ఉన్న పక్షపాతం లేకుండా అన్ని పార్టీల వారికి ఈ 6గ్యారంటీలు అమలు అందిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ప్రజల పట్ల పక్షపాతం ఉండదని కాంగ్రెస్ అంటేనే అందరి ప్రభుత్వమన్నారు. వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు, మద్దతు ధర, కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు, రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్లాల్లో ధాన్యం కొనుబోలు చేస్తే.... ప్రభుత్వం మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, వృద్దులకు, వికలాంగులకు పింఛన్లు 100రోజుల ఉపాది హామీ పని, పేదలకు



కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో తీసుకువచ్చామన్నారు. ప్రజలు తెలంగాణ రాష్ట్రం కావాలని కోరితే ఇచ్చింది... కూడా కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర సంపదను ప్రజలకు పంచకుండా టీఆర్ఎస్ పాలకులు దోచుకు తింటున్నారని అందుకే ప్రజల తెలంగాణ తెచ్చుకోవాలని రాహుల్‌గాంధీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఎన్నికల నిర్వహణలో అక్రమ రవాణా, ప్రలోబాల నివారణకు కృషి :ఎస్పీ

**సూర్యాపేటక్రైం, ప్రభాతవార్త:**

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబందించి అన్ని నియోజకవర్గాల పరిధిలో పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రతి నియోజకవర్గానికి పోలీస్ నోడల్ అధికారులను ఏర్పాటు చేసి అన్ని శాఖల సంన్వయంతో ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నామని ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ నిర్వహిస్తూ, 7 అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద, 7 అంతర్ జిల్లా పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తున్నాం అని అన్నారు. తనిఖీలో పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు దుస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, గంజాయి, మద్యం సీజ్ చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో అక్రమ రవాణా జరగకుండా, ప్రలోబాలు జరగకుండా కట్టుదిట్టంగా పనిచేస్తున్నాం అన్నారు. సమస్మాత్మక గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. డిజిటల్ లావాదేవీలపై మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ చేస్తుందన్నారు. దృవపత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు, విలువైన వస్తువులు రవాణా చేస్తే సీజ్ చేస్తున్నాం అని తెలిపారు.

### రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

**కురవి, నవంబర్05, ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యానా యక్‌తోనే అభివృద్ధి సాద్యమని కురవి సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు. ఆదివారం చీమలతండాలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి తండాకురోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. ఇంటి ముందు అభివృద్ధి, కంటి ముందు అభ్యర్ధి అనే నినాదంతో ముందుకు కదిలి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి వలసవాదులకు తగిన బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య మంగిలాల్, వెంకన్న,భూక్య చింగ్యనాయక్, పాల్గొన్నారు.

# దేవరకొండలో త్రిముఖ పోటీ

# ప్రచారం ముమ్మరం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి

**దేవరకొండ (రూరల్) ప్రభాతవార్త**

కాంగ్రెస్ అభ్యర్థిగా నేనావత్ బాలునాయక్, బిఆర్ఎస్ అభ్యర్థిగా రమావత్ రవీంద్రకుమార్ నాయక్, బిజెపి పార్టీ అభ్యర్థిగా కేతావత్ లాలునాయక్ తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరగనుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి బాలునాయక్, బిఆర్ఎస్ పార్టీ నుంచి రమావత్ రవీంద్రకుమార్, బిజెపి పార్టీ నుంచి లాలునాయక్ కేతావత్ దేవరకొండ నియోజకవర్గంలో పోటీలో ఉన్నారు. బాలునాయక్ 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పనిచేశారు. 2014లో నల్గొండ జిల్లా పరిషత్ చైర్మెన్‌గా పనిచేశారు. 2018లో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2018 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేస్తూ దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు భరోసాను ఇస్తూ పార్టీని బలోపేతం చేశారు. రమావత్ రవీంద్రకుమార్ సిపిఐ నుండి మొదటిసారి 2004లో ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. 2014 కాంగ్రెస్ మద్దతు రెండోసారి ఎమ్మెల్యేగా 60 వేల తేడాతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాలునాయక్‌పై గెలుపొందడం జరిగింది. 2015 సంవత్సరంలో సిపిఐ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి మారడం జరిగింది. 2018వ సంవత్సరంలో దేవరకొండ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్‌పై 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. దాని తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బాధ్యతలు అప్పగించడం జరిగింది. దాని తర్వాత రవీంద్రకుమార్ యొక్క ఒంటెద్దు పోకడల నేపథ్యంలో 2023వ సంవత్సరంలో దేవేందర్‌నాయక్‌కు రవీంద్రకుమార్ యొక్క వ్యతిరేకత వర్గం టికెట్ కేటాయించకపోవడంతో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న దేవేందర్‌నాయక్ యొక్క బలమైన వర్గం మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింలు, దేవరకొండ ఎంపిపి జానీ యాదయ్య, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కాంగ్రెస్‌లోకి మారడంతో రవీంద్రకుమార్ బలంగా ఉన్న వర్గం కాంగ్రెస్‌లోకి మారడంతో టిఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు తగ్గాయి. 2014వ సంవత్సరంలో లాలునాయక్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలు కావడం జరిగింది. ఎన్నికలలో లాలునాయక్‌కు 40 వేల ఓట్లు రావడం జరిగింది. దాని తర్వాత నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో లాలునాయక్ బిజెపి పార్టీలోకి వెళ్లారు. 2023వ సంవత్సరంలో బిజెపి పార్టీ అభ్యర్థిగా లాలునాయక్ పేరును బిజెపి అధిష్టానం ఖరారు చేసింది. లాలునాయక్ ఎల్ఐసి డెవలప్‌మెంట్ అధికారిగా తన యొక్క ఉద్యోగంలో రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావడం జరిగింది. రవీంద్రకుమార్ నియోజకవర్గంలో పర్యటిస్తూ తన యొక్క ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను చూసి తనను నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని రవీంద్రకుమార్ కోరుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ మెనిఫెస్టోను చూసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరుగుతుండడంతో అభ్యర్థులంతా పోటీపై దృష్టి పెట్టారు. దేవరకొండ నియోజకవర్గం ఎస్టీ రిజర్వుడు కావడంతో ఇక్కడ అభ్యర్థులంతా ఎస్టీలే కావడం గమనార్హం. కాంగ్రెస్ నుంచి బాలునాయక్ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయడంతో దేవరకొండ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ప్రజలందరు ఆనందంలో మునిగి తేలుతున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పేరు ఖరారు చేసినప్పటి నుండి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లోకి వలసల పర్వం కొనసాగుతుంది. బాలునాయక్ కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకుడు కావడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి దేవరకొండ నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరు కాంగ్రెస్ పార్టీలోకి బాలునాయక్ ఆధ్వర్యంలో చేరడం జరుగుతుంది. ప్రభుత్వం యొక్క అవినీతి, ప్రజలకు ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతి, రాష్ట్రప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాల వల్ల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రజలందరు కాంగ్రెస్‌లోకి వలసల పర్వం కొనసాగుతుంది. నియోజకవర్గంలో గడపగడపకు బాలునాయక్ తిరుగుతూ కాంగ్రెస్ మెనిఫెస్టోను వివరిస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలందరికి వివరిస్తూ తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే భవిష్యత్తులో దేవరకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కృష్ణా జలాలు ప్రతి ఒక్క ఎకరాకు అందేవిధంగా అభివృద్ధి చేస్తానని తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. బిజెపి నుండి దేవరకొండ నియోజకవర్గంలో లాలునాయక్ పేరు 2వ తేదిన ఖరారు కావడంతో ప్రచారంలో బిజెపి పార్టీ అభ్యర్థి వెనకంజలో ఉన్నారు. పార్టీ అభ్యర్థి విషయంలో బిజెపి పార్టీ చాలా ఆలస్యంగా అభ్యర్థిని ఖరారు చేయడంతో ప్రచారంలో బిజెపి పార్టీ అభ్యర్థి చాలా వెనకంజలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి తనకు ఒకసారి దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ప్రజలందరిని కోరుతున్నారు. దేవరకొండ నియోజకవర్గంలో మహిళ ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అవినీతి అక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేవరకొండ నియోజకవర్గంలో యువకులు, మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, నిరుద్యోగులు ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారు. తమ యొక్క ఓటుతో రవీంద్రకుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సిద్ధంగా ఉన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ నాయక్ ప్రచారానికి ప్రజలు గ్రామాల్లో అడ్డుపడడంతో దేవరకొండ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్‌కు గట్టి షాక్ తగులుతుంది. ప్రజలు అడుగడుగునా రమావత్ రవీంద్రకుమార్‌కు నిరసన తెలియజేస్తున్నారు. గ్రామాల్లో రాకుండా అడ్డుపడుతున్నారు. దీంతో ఏమి చేయలేని పరిస్థితిలో ప్రచారం చేయకుండానే వెనకడుగు వేయడం జరుగుతుంది. దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు రవీంద్రకుమార్ యొక్క అవినీతి అక్రమాలు వ్యతిరేక విధానాల వల్ల ప్రజలందరు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి బాలునాయక్ ఆధ్వర్యంలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే దేవరకొండ అభివృద్ధి చెందుతుందని ప్రతి గ్రామంలో తండాల్లో ప్రజల మనసులో రావడంతో దేవరకొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమనిపిస్తుంది. బిజెపి పార్టీ అభ్యర్థి ప్రకటించడంలో ఆలస్యం కావడంతో ప్రచారంలో చాలా వెనకంజలో ఉన్నది.




## అంబేద్కర్ కాంస్య విగ్రహానికి స్వాగతం పలకండి

**-బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్యవస్థాపక కమిటీ 1989**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్యవస్థాపక కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ కమిటీ అధ్యక్షులు బోళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 1989లో భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో మా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించినటువంటి అంబేద్కర్ విగ్రహం శిధిలావస్థకు చేరుకోవడం వల్ల, విగ్రహాన్ని పునర్నించే ఆలోచనలో భాగంగా స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలో ఆయన ఈ విషయంపై సానుకూలంగా స్పందించి విగ్రహానికి అయ్యే పూర్తి ఖర్చులు భరించేందుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగానే పోయిన ఏడాది ఫిబ్రవరిలోనే విగ్రహానికి ఆంధ్ర రాష్ట్రంలోని, అమలాపురం దగ్గర గల కొత్తపేట గ్రామంలో ప్రముఖ విగ్రహశిల్పి అయిన వడయార్ దగ్గర కాంస్య విగ్రహం కొరకు ఎమ్మెల్యే ద్వారా మేము అడ్వాన్స్ ఇవ్వడం జరిగిందని, కాంస్య విగ్రహం తయారు చేయడానికి 7 నుండి 9 నెలల కాలం పడుతుంది కాబట్టి, విగ్రహ తయారీ కొద్దిగా సమయం పట్టిందని, ఇప్పుడు విగ్రహ తయారీ పూర్తి అవ్వడం జరిగిందని, ఎన్నికల తర్వాత విగ్రహాన్ని పునర్నిర్మానించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 7న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం భద్రాచలానికి తీసుకువస్తున్న సందర్భంగా దళిత, గిరిజన, బహుజనులు, అంబేద్కర్ వాదులు అందరూ విగ్రహ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్యవస్థాపక కమిటీ 1989 అధ్యక్షులు బొళ్ళ వెంకటేశ్వర్లు, పి.రాజేశ్వరరావు, ఈ.రాజేశ్వరరావు, జాన్ రాజు, పెద్దిరాజు, సరెళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలుపు కోసం దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మిలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన తాటివారిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలతో వారు మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థి గెలుపొందితే ఏజెన్సీ అభివృద్ధి చెందుతుందని వారు ప్రజలకు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, కుంజా సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

**-మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**-పొదెం వీరయ్య**

చర్ల, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వలస ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గత ఎన్నికల్లో నన్ను గెలిపించిన మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అడ్డు తగిలిందని, ఈ దఫా జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మీ సమస్యలన్నింటిని పరిష్కారానికి కృషి చేస్తానని పొదెం వీరయ్య వలస ఆదివాసీలకు హామీ ఇచ్చారు. ఆదివారం చర్ల మండలంలోని మారుమూల బూరుగుపాడు గ్రామంలో వలస ఆదివాసీలతో ప్రత్యేక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎన్నో ఏండ్లుగా ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం నుండి ఇక్కడికి వలస వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నానని అన్నారు. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన వారికి ఎస్టీ సర్టిఫికేట్‌లు ఇవ్వకపోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదం అన్నారు. ఎన్నో ఏండ్లుగా పోడు సాగుచేసుకున్న వారికి పట్టాలు ఇవ్వకపోవడం



దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వలస ఆదివాసీలు ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకున్న పోడు భూములకు పట్టాలతో పాటు ఎస్టీ సర్టిఫికేట్‌లు ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని కోరారు. ఈ సందర్భంగా వలస ఆదివాసీ సంఘ సభ్యులు మాట్లాడుతూ .. ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టు ప్రభాల్య ప్రాంతం వల్ల బ్రతకలేక ఈ ప్రాంతానికి వచ్చిన మేము ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని, ఇక్కడ ఓటు హక్కు, రేషన్ కార్డు, అన్ని రకాల హక్కులు పొంది ఉన్నత చదువులు చదివామని, మాకు ఎన్నో ఏండ్లుగా లేని ఇబ్బందులు, ఇటీవల వచ్చిన ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వలస ఆదివాసీలమైన మేము ఉన్నత చదువులు చదివి ఎటువంటి ఉద్యోగాన్ని చేపట్టాలన్న దానికి సంబంధించిన సర్టిఫికేట్‌లు పొందాలంటే అధికారులు అడ్డు తగులుతున్నారని అన్నారు. ఆదివాసీల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్న అవి మా దరికి చేరడం లేదని అన్నారు. ఇటు ప్రభుత్వం కానీ, అధికారులు కానీ, రాజకీయ పార్టీలు కానీ మమ్మల్ని ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల చెడు మార్గం వైపు పయనించాల్సి వస్తుందన్నారు. మా సమస్యలను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, జడ్పీటీసీ ఇర్ప శాంత, సర్పంచ్ యలకం నరేంద్ర, ఎంపీటీసీ మడకం పద్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, శీమకుర్తి భద్రం, బండారు రామకృష్ణ, మేడిచర్ల కుమార్, ఎడారి గణపతి, చల్లకోటి వాసు, సుందరి సురేష్, అలవాల బాలు, చింతిర్యాల రవికుమార్, ఉపసర్పంచ్ సిరిపురపు శివ, పూసుగుప్ప సర్పంచ్ గుండి గోపాల్‌కృష్ణ, అల్లి సాగర్, పందు, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే భద్రాద్రి అభివృద్ధి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

అమరవీరుల ఫలితంగానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే అమరజీవి కామ్రేడ్ బత్తుల భీష్మారావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. బత్తుల భీష్మారావు 38వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భద్రాచలం ఏజెన్సీలో అభివృద్ధి నిరోధక శక్తులుగా ఉన్న ఆనాటి నక్సలైట్ గూండాలు వీఆర్‌పురం మండలం జీడిగుప్ప అటవీ ప్రాంతంలో కాపుగాచి దాడి చేసి ప్రాణాలు తీసారు అన్నారు. ఈ దాడిలో బత్తుల భీష్మారావు నెల రోజులపాటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారని గుర్తు చేశారు. ఆ దాడిలో ఆనాటి ఎమ్మెల్యే కుంజా బుజ్జి, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్యలకు గాయాలు



అయ్యాయని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో మారుమూల గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన అనేక మంది సిపిఎం నాయకులు బండారు చందర్రావు, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, పులి రామయ్య, మడివి మూకయ్య తదితర నాయకులను నక్సలైట్ గూండాలు హత్య చేశారని అన్నారు. సిపిఎం నాయకుల త్యాగాల ఫలితంగానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడంమే బత్తుల భీష్మారావుకు మనమిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఎర్ర జెండాను ముందుకు తీసుకోవాలని రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడారు. ఈ ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, యన్ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, సత్య, సీనియర్ నాయకులు ఏంవిఎస్ నారాయణ, నేటపట్ల భాస్కర్ రెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ కోవర్ట్‌ల వ్యవహరించారు

సారపాక, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం తెలుగుదేశం ఐటీసీ టీఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో టీఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంతో నమ్మకంతో బీసీ నాయకుడు అని పార్టీ అధ్యక్ష బాధ్యతలు కాసాని జ్ఞానేశ్వరునికు అప్పగిస్తే నమ్మకద్రోహం చేసి, పార్టీని బలహీన పరిచే విధంగా పనిచేశారన్నారు. కాసానికి జ్ఞానేశ్వర్ అధ్యక్షుడు అయిన తొలి రోజు నుండి ఒక పార్టీకి కోవర్టుగా పనిచేసి పార్టీని తీవ్రంగా దెబ్బతీశారని, తెలంగాణ రాష్ట్రంలో అనేక నియోజకవర్గాలలో పటిష్టంగా ఉన్న పార్టీని ఈ రోజు పోటీ చెయ్యని పరిస్థితికి తీసుకువచ్చింది జ్ఞానేశ్వర్ అని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక నాయకుడు సొంత ఖర్చుతో ప్రతిష్టాత్మకమైన




సభా ఏర్పాటు చేస్తే జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం అభిమానులు స్వతహాగా సొంత ఖర్చులతోటి సభకు విచ్చేసి విజయవంతం చేశారని, అది తొలి మెట్టుగా రాష్ట్రం మొత్తం సభలు నిర్వహిస్తామని తెలియజేసి, మిగిలిన జిల్లాల్లో సభలో నిర్వహించకుండా పార్టీని బలహీనపరిచే చర్యలు చేపట్టారని తెలియజేశారు. తనకి ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారాల గురించి ప్రభుత్వంపై ఎటువంటి విమర్శలు చేయకుండా, ఇతర తెలుగుదేశం నాయకులు కూడా విమర్శలు చేయనీయకుండా చేసి పార్టీని నిర్వీర్యం చేయాలని చూశారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని చంద్రబాబు నాయుడుని విమర్శించడం ఆయన దివాల కోరు తనానికి నిదర్శనమని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం పినపాక నియోజకవర్గంలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరారవు, ఐటీసీ టీఎన్‌టీయుసీ అధ్యక్షులు కనక మెడల హరిప్రసాద్, గల్లా నాగభూషయ్య, కాకర్ల సత్యనారాయణ, నెట్టెం భాస్కర్, జీవన్ రెడ్డి, కుందేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించాలి

## భట్టి సతీమణి నందిని

బోనకల్, నవంబర్ 05, (ప్రభాతవార్త)

ప్రజా ప్రభుత్వం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించాలని కాంగ్రెస్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని మల్లు నందిని, విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రాన్నే శాసించే స్థాయిలో ఉంటుందని, మధిర నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలని కేవలం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉంటేనే మధిర నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి



చేసిన ఘనత భట్టి విక్రమార్క, అది రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర ఏ స్థానాన్ని ఉంటుందో విద్యార్థులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఆరు గ్యారంటీలను సోనియా గాంధీ ప్రకటించారన్నారు. ఆ పథకాలు అమలు చేయడానికి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని తీసుకు రావాడానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ జడ్పీటిసి మాదురి సుధీర్‌బాబు, ముష్టికుంట్ల కాంగ్రెస్ నాయకులు పిల్లల మర్రి నాగేశ్వరరావు, బంధం నాగేశ్వర రావు, మురళీ, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, కర్నాటి రామకోటేశ్వరరావు, ఎసీ సెల్ మండలాధ్యక్షులు మారువల్లి ప్రేమ్‌కుమార్, మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె బడే, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, చిరునోముల సర్పంచ్ ములకారపు రవి, కాంగ్రెస్ నాయకులు నర్సయ్య శాస్త్రి, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపండి

## 10న జరిగే నామినేషన్‌కు భారీగా తరలిరావాలి: పోన్నం

చింతకాని, నవంబర్ 5, (ప్రభాతవార్త) :

ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఆదివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాల్లో జరిగిన సీపీఐ (ఎం) కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సీపీఐ (ఎం) అభ్యర్థి గుర్తు కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల బరిలో కలిసివచ్చే లౌకిక వాద శక్తులతో కలిసి పనిచేస్తామన్నారు. బీజేపీ మతోన్మాద



పార్టీని తరిమికొట్టడమే ఎర్రజెండా లక్ష్యమన్నారు. అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఈనెల 10వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు చెప్పారు. నామినేషన్ ర్యాలీ సభకు మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు సానుభూతిపరులు అభ్యుదయవాదులు ప్రజాతంత్ర శక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, మద్దిన్ని బసవయ్య, పులియజ్ఞ నారాయణ, శాఖ కార్యదర్శి కె వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలతో వైరా రిజ్వాయర్ నింపుతాం

## మదన్‌లాల్‌కు కెసిఆర్ హామీ

వైరా, నవంబర్ 05, (ప్రభాతవార్త)

వైరా రిజ్వాయర్‌ను సాగర్ జలాలతో నింపుతామని ముఖ్యమంత్రి కెసిఆర్ మదన్ లాల్‌కు హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలో నిర్వహిస్తున్న ఎన్నికల సభలో ప్రసంగించేదుకు వచ్చిన కెసిఆర్‌కు వైరా పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ఆయకట్టు రైతులు వైరా రిజ్వాయర్‌లో నీళ్లులేక ఆందోళన చెందుతున్న విషయాన్ని కెసిఆర్‌కు దృష్టికి తెచ్చారు. దీంతో కెసిఆర్ రైతుల సంక్షేమ దృష్ట్యా సాగర్ జలాలను వైరా రిజ్వాయర్‌లో నింపి రైతులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. వైరా ఆయకట్ట కింద సుమారు 22 వేల ఎకరాలు వరి సాగు చేస్తున్నారు. వరి పొట్ట దశకు వచ్చి పాలుపోసుకొనే దశలో ఉంది. ఈ సమయంలో మరో రెండు తడులు నీరు అవసరం రైతులకు ఉంటుంది. కానీ నీరు మాత్రం అందుబాటులో లేదు. దీంతో గత




నాలుగైదు రోజులుగా ఆయకట్ట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి రైతులు ఖమ్మం వెళ్లి ఎంపి నామా నాగేశ్వరరావు దృష్టికి కూడా సాగు నీటి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే నామా అధికారులతో మాట్లాడుతూ ఎంత నీరు అవసరం ఉంటుందో, అంత నీరును సాగర్‌ను నుంచి తీసుకుంటే పంట చేతి వస్తుందో వివరాలు సేకరించారు. ఈ విషయమై సి.ఎం. దృష్టికి తీసుకెళ్లి రైతులు నష్టపోకుండా సాగర్ జలాలతో వైరా రిజ్వాయర్ నింపి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆ మేరకు వైరా అభ్యర్థి మదన్‌లాల్, నామా ఇతర పార్టీ నాయకులు ఖమ్మంలో సి.ఎం. కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ వెంటనే రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# అందుబాటులో ఉండి సేవలందించడం తనతో సాధ్యం: సోమారపు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం తనతోనే సాధ్యమని, తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉదయం6గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేశానని మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ పోతనకాలనీ, న్యూమారేడుపాకలో రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో కమ్యూనిటీ హాల్స్, మహిళా భవనాలకు నిధులు సమకూర్చానని, కానీ ఇంత వరకు అవి ఇప్పుడున్న వారు పూర్తి చేయలేకపోయారని, తాను తీసుకు వచ్చిన వందల కోట్ల రూపాయల పనులు ఇంకా ఇప్పటికీ పూర్తి చేయలేదని అన్నారు. తిరిగి తనను గెలిపించుకుంటే 24గంటలు మంచి నీరు అందేలా కృషి చేస్తానని, ఈ ప్రాంతాన్ని గ్రీన్ సిటీగా మార్చి కాలుష్య రహిత ప్రాంతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని, వరల్డ్ బ్యాంక్ నుంచి నిధులు తీసుకు వచ్చే సత్తా తనకు ఉందని, ఆ నిధులతో రామగుండంను ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. తనకు రామగుండం ప్రజలు మరో అవకాశం కల్పించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు అరుణ్ లావణ్య, రాజమణి, కుసుమ, రవి నాయక్, కదారి సురేష్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.




# బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం:రవిబాబు



బోనకల్, నవంబర్ 05, (ప్రభాతవార్త)

బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే వైద్యసేవలు అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కొనియాడారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంపునకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు హాజరై మాట్లాడుతూ సిపిఐ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు. ప్రకాశరావు కుటుంబీకులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు , సానుభూతి పరులు ఆయన ఆశయాలను కొనసాగించడం గొప్ప విషయమన్నారు. ఏ ప్రభుత్వాలు అయినా విద్య, వైద్యం విషయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం లేదని, ఈ తరుణంలో మంచి సదృశ్యంతో బిపి, షుగర్ క్యాంపును రూపొందించి పేద, మధనయ తరగతి వారికి నాణ్యమైన వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్ట్‌సేవలను కొనియాడారు. కోవిడ్ మహమ్మారి అనంతరం ఆరోగ్యవంతులు కూడా బిపి, షుగర్, పక్షవాతం తదితర అనారోగ్య బాధితులు అవుతున్నారన్నారు. అనియంత్రిత మధుమేహంతో ప్రమాదకర గుండె, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు సంభవించి తీవ్ర అనారోగ్య పాలు చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి బిపి, షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. వీటిలో ఎక్కువగా వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్‌లో బిపి, షుగర్ మందుల ఖర్చు నెలకు వెయ్యి నుండి ఐదువేల రూపాయల వరకు ఉంటుందన్నారు. ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు. ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు, టి.పవన్ కుమార్, డి. సాయికుమార్‌లు వైద్య సేవలు అందించగా కంటి వైద్యులు సూతగాని శ్రీకాంత్ పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్ల పంపిణీ చేశారు. అనంతరం క్యాంపులో 100 రోగులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, ఆర్ఎంపిడబ్ల్యుఎ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, చేతులు మీదుగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమరనాథ్, క్యాంపు సహాయకులు యంగల గిరి, రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత రామగుండంగా తీర్చిదిద్దుతా:సంధ్యారాణి

గోదావరిఖని, (ప్రభాతవార్త).

రామగుండం నియోజక వర్గంలో బిజెపి పార్టీని గెలిపిస్తే అవినీతి రహిత రామగుండంగా తీర్చిదిద్దుతానని బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. రామగుండం కార్పొరేషన్ 32వ డివిజన్ ఎల్‌బినగర్‌లో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మంగళ హారతులు, పూలతో సంధ్యారాణికి స్వాగతం పలికారు. తెలంగాణ మొత్తం రామగుండం వైపు చూస్తుందని, ఈ ఎన్నికలు కోట్ల రూపాయల నాయకులకు, సామాన్య నిరుపేద మహిళకు మధ్య ఎన్నికల యుద్ధం నడుస్తుందని అన్నారు. ఇప్పటికే ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరుతో స్థానిక నాయకుడు ప్రజలను మోసం చేసి ఎంతో మంది ఆత్మహత్యలకు కారణం అయ్యారని విమర్శించారు.




## డ్రైనేజీ పనులు పూర్తయినాయా

**- మీ సమస్య తీరిందా... సీఎం కేసీఆర్**

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 5 - ప్రభాతవార్త:*



డ్రైనేజీ పనులు పూర్తయినాయా.. మీ సమస్య తీరిందా... అంటూ సీఎం కేసీఆర్ శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్‌ను స్వయంగా పలకరించారు. ప్రజా ఆశీర్వాద సభ వేదికపై స్వయంగా పలకరించి మాట్లాడారు. దీంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఉన్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన మహిళలు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 5 - ప్రభాతవార్త:*



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మహిళలు భారీగా తరలివచ్చారు. శ్రీనగర్‌పంచాయతీలోని ఇందిరా నగర్, సాయినగర్, శ్రీనగర్ నుంచి, అశోక్‌నగర్ పంచాయతీ నుంచి స్వచ్ఛందంగా సుమారు 1500 మంది ప్రజలతో తన ఇంటి దగ్గర నుంచి ఇందిరానగర్ శ్రీనగర్ అయ్యప్ప ఆలయం వద్ద నుంచి గణేష్ టెంపుల్ మీదుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంకి ర్యాలీగా మేళతాళాలతో బయల్దేరి డాన్సులు వేస్తూ పాటలు పాడుతూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ సాంబశివరావు, కొట్టి వెంకటేశ్వరరావు, గుర్రం బాబురావు, లగడపాటి రమేష్, కొల్లు కొండలరావు, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## డా.తెల్లం వెంకట్రావు గెలుపుకు కోసం పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు స్వగ్రామం చిన్న బండిరేవు గ్రామంలో ఉన్న పురాతన దేవాలయం శివాలయంలో ఆ పార్టీ నాయకులు తెల్లం వెంకట్రావు గెలుపును ఆకాంక్షిస్తూ ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నబండిరేవు గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నబండిరేవు గ్రామపంచాయతీ సర్పంచ్ కారం జయమ్మ, రంజిత్‌కుమార్, రాజు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి

**- ఏజెన్సీ ప్రాంతంలో కులస్తుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా**

**- మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**

*చంద్రుగొండ, నవంబర్ 5 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, సంఘం బలోపేతానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య స్పష్టం చేశారు. ఆదివారం చంద్రుగొండలో జరిగిన మండల మున్నూరుకాపు కులస్తుల విస్త్రత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, గిరిజనేతరులుగా ఈ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, గిరిజనేతరులుగా ఈ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మున్నూరుకాపుల కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంతో రెవెన్యూ శాఖా పెడుతున్న ఇబ్బందులు సైతం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారిస్తామన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అయితే అత్యధిక సీట్లు మున్నూరు కాపులకు ఇస్తుందో ఆ రాజకీయ పార్టీకి నైతిక మద్దతు ఇస్తామన్నారు. అనంతరం ఘనంగా కొండ దేవయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మహేందర్, వల్లాల ప్రసాద్, ఆదిమల్ల కోటేశ్వరరావు, బాపట్ల మురళీ, యూఎస్ ప్రకాశరావు, లంకా నరసింహారావు, వాసాల వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి కృష్ణయ్య, భూపతి రమేష్, ఒంద్రుమెట్ల కోటేశ్వరరావు, సుంకర రామారావు, రాములు, చల్లా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ కోసం అనువైన స్థలాన్ని పరిశీలించిన విప్ రేగా

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లకు సంబంధించి తెలందాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి, అనువైన స్థలాన్ని పరశీలించారు. ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో పాటు, ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో 200ల మందికి అన్నదానం

*చర్ల ప్రభాతవార్త:*

మీ కోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం, 103వ వారం రిషిక జన్మదినోత్సవం సందర్భంగా నానమ్మ ఈర్ని పద్మావతి లీలామోహన్ రావు, కుటుంబ సభ్యులు పంపిన వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30కు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. ఈ విధంగా మన శుభకార్యాలను పేదలతో పంచుకుని, వారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ని కృష్ణ మోహన్, దొడ్డి ప్రదీప్, జవ్వాది సతీష్, ఎంవీఎస్ఎన్ చారి, దొడ్డి సూరిబాబు, దొడ్డి రమణారావు, కొమారి శ్రీను, పరిటాల రమణ, గొమ్ముగూడెం చారి, రంగు వెంకట్, పుప్పాల వెంకటరమణ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పోలీసుల కవాతు

*ఇనుగుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త*

రాబోవు ఎన్నికలను పురస్కరించుకుని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మండల కేంద్రంలో కేసముద్రం ఎస్సై తిరుపతి,మహబాద్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీసులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెపుతాం

**-ఈసారి మా మద్దతు హస్తం వైపు ఉంటుంది**

**-టీడీపీ,సీపీఐ ఆత్మీయ సమ్మేళనంలో నాయకులు**

*సారపాక, ప్రభాతవార్త :*



ఆదివారం బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో చంద్రబాబు నాయుడు అభిమానులు, టీడీపీ, సిపిఐ నాయకులు ఆత్మీయ సమ్మేళాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 200 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీపై, వైఎస్ఆర్‌సిపి పార్టీపై, బూర్గంపహాడ్ మండలంలోని టీడీపీ సీనియర్ నాయకులు, సిపిఐ నాయకులు నిప్పులు చెరిగారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై తెలంగాణలో లొల్లి ఎందుకు అని పగడ్బాలు పలికిన బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు విమర్శిస్తే ఎలా ఉంటుందో ఈసారి ఓట్ల రూపంలో , బీఆర్ఎస్ పార్టీకి, బీజేపీ పార్టీకి తెలియజేయాలని టీడీపీ నాయకులు కోరారు. ఆదివారం జరిగినటువంటి మండల నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో అందరి మాట చెప్పకనే చెబుతూ రెండు చేతుల చప్పట్లతో ధ్వని వినిపిస్తూ, ఈ ఆత్మీయ సమ్మేళానికి హాజరైన వారందరూ తమ చప్పట్లతో ఈసారి తమ మద్దతు హస్తం వైపు ఉంటుందని చెప్పకనే చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోటు రంగారావు, జగదీశ్ రావు, సత్యనారాయణ, కన్నదారి రమేష్, టీఎన్‌టీయుసీ అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు నలజాల సత్యనారాయణ, మువ్వ వెంకటేశ్వరరావు, చంద్రబాబు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.




# కష్టపడే వారికి యేసుక్రీస్తు ఆశీస్సులు ఉంటాయి

**- బీఎస్పీ అభ్యర్థి యెర్రా కామేష్‌ను**

**ఆశీర్వదించిన చర్చి పాస్టర్లు**

*పాల్వంచ, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పోరాటం చేసే వారికి యేసుక్రీస్తు దీవెనలు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని చర్చి ఫాదర్ డాక్టర్ నాగభూషణం, సాధు టైటస్ లివింగ్, జాన్ బాబులు బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్‌ను దీవించారు. పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ ఆరోగ్య మాత చర్చి, ఏ కాలనీలోని సీఎస్ఐ చర్చి, నెహ్రూనగర్‌లోని ఆరాధన ప్రార్థనా మందిరం, కాంట్రాక్టర్స్ కాలనీలోని పెంతుకోస్తు చర్చిలో కామేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనుక్షణం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని



పోరాటం చేస్తున్న కామేష్‌ను ప్రజలే గెలిపించుతీరుతారని దీవించారు. కామేష్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని, భారత రాజ్యాంగమే ఎన్నికల మేనిఫెస్టోగా ఉన్న బీఎస్పీ అధికారంలోకి వస్తానే అన్ని వర్గాల ప్రజలు న్యాయం జరుగుతుందని అనారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ చేరికలు కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్, తాటి పాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ మహిళకు రూ.70 వేలు జరిమానా

*జూలూరుపాడు, నవంబర్ 5 - (ప్రభాతవార్త):*



మండలంలోని భీమ్లాతండా పాపకొల్లు గ్రామంలో అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న బానోత్ రామి అనే మహిళను ఎక్సైజ్ అధికారులు పట్టుకొని ఎంఆర్‌వో ఎదుట హాజరుపర్చి ఒక ఏడాది కాలం పాటు లక్ష రూపాయల బాండ్‌తో బైండోవర్ చేశారు. తదుపరి అట్టి మహిళ తీవ్ర పశ్చాత్తాపంతో ఆమె తన చర్యలను పునరావృతం చేయనని వాగ్దానం చేస్తూ తన మార్గాలను చక్కదిద్దుకోవాలని రెండవ అవకాశాన్ని కోరింది. ఆమె విజ్ఞప్తితో అధికారులు ఆమెకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఆమెను వెళ్లడానికి అనుమతించారు. అయితే ఆమె తన హామీని నిలబెట్టుకోకుండా మరోసారి నాటుసారా విక్రయిసూనత మరోసారి అధికారులకు పట్టుబడింది. చట్టాన్ని ఉల్లంఘించినందుకు జూలూరుపాడు ఎంఆర్‌వో ఆమెకు రూ.70 వేలు జరిమానా విధించడం జరిగింది. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ ఎల్.జయశ్రీ, ఎస్సై సాయికుమార్, హెచ్‌సీ ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**-'వార్త' కథనానికి స్పందన**

*ములకలపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త) :*



వార్త దినపత్రికలో 2న 'ఇసుక మాఫియాకు అడ్డుకట్ట పడేనా' అనే కథనం ప్రచురితం కావడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఇసుక మాఫియా అక్రమ ఇసుక రవాణాపై పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. శనివారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ములకలపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై సాయికిషోర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వీకే.రామవరం పంచాయతీ అదే గ్రామానికి చెందిన కొండరు వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్లలో లోడ్ చేసుకుని తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు సిబ్బందిని ఆ ప్రదేశానికి పంపి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను తహశీల్దార్‌కు అప్పగించడం జరుగుతుందని, ఇసుక తరలిస్తున్న వారిని ఆయన ఎదుట బైండోవర్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

*జఫర్‌గడ్, నవంబరు 5 (ప్రభాతవార్త) :*

జఫర్‌గడ్ మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గుట్ట సన్నిధిలో సీతారామచంద్రస్వామి ఆలయంలోని లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. మండలకేంద్రంలోని రామాలయం వద్ద బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ ప్రభోధికి పారాయణాలు, అనంతరం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం మండలకేంద్రంలోని పురవీధులలో గరుడ వాహనంపై స్వామివారిని మహిళలు కోలాటాలతో ఘనంగా ఊరేగించారు. పండితులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యాలు, వెంకన్నచార్యులు, భక్తులు భిక్షపతి యుగంధర్, రామయ్య, సీతారాములు, హరిశంకర్, భూమేశ్వర్, చిన్న నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

*తరిగొప్పుల, నవంబరు 5 (ప్రభాతవార్త) :*

మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చింతల ఆనంద్ మాదిగ అధ్యక్షతన హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద రాజు మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంత చేయడానికి గ్రామాల్లో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాలందరూ అధికసంఖ్యలో పాల్గొని లక్షలాదిమందిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ భ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్05, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును గెలిపించాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 20, 21వ వార్డులలో పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, చల్ల రేణుక, కుర్మిళ్ల రజిత శ్రీనివాస్, నాయకులు రజనీకాంత్, నగావత్ ప్రభాకర్, నోముల నారాయణ, షేక్ ఇజాజ్, దిలీప్, మట్టేవాడ సురేష్, ఎల్ల కిష్టయ్య, పిక్కల సారయ్య, అనుప్, రాజబాబు, పాష, గుమ్మడి వెంకన్న, బీర్‌చంద్, ముంజాల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులను తరమికొట్టాలి

*భూపాలపల్లి, నవంబర్05, (ప్రభాతవార్త)*

అమ్ముడుపోయే నాయకులు, భూకబ్జాదారులను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఓటర్లను కోరారు. భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని జంగేడు, ఆకుదారివాడ, ఫక్కీర్‌గడ్డలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లిలోని పలు ప్రాంతాలను బొందలగడ్డగా మార్చిన ఘనత మన తెలంగాణ సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పిన సీఎం కేసీఆర్ మాయ మాటలతో ప్రజలను గారడి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, వేశాల సత్యవతి, దొంగల రాజేందర్, తుమ్మేటి రాంరెడ్డి, కోరే సుధాకర్, కరివేద మనోహర్‌రెడ్డి, ఊరేటి మునేందర్‌రెడ్డి, మందల రఘునాథ్‌రెడ్డి, అజ్మీర సునిత, భాగ్య, గీస సంపత్, బోరం రాజయ్య, వెంకట్రామిరెడ్డి, కంబాల రాజయ్య, నాంపల్లి కుమార్, రాజ్‌కుమార్, నితిన్, సాయి ప్రదీప్‌రెడ్డి, నాగరాజు, రాణి పాల్గొన్నారు.



## బెల్టుషాపుల నిర్వాహకులపై కేసులు నమోదు

*ములకలపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త) :*



ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌తో కలిసి శనివారం ఎక్సైజ్ పోలీసులు మండల వ్యాప్తంగా అనుమానిత దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. మండలంలోని మూకమామిడి, ముత్యాలంపాడు, జగన్నాధపురం, రాజాపురం గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తుల నుంచి సుమారు రూ.30వేల విలువైన మద్యం బాటిళ్ల సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు. ఎన్నికల వేళ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇరిగేషన్ డీఈ మోతీలాల్, పోలీసు సిబ్బంది, ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## సతీష్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

*బచ్చన్నపేట, నవంబరు 5 (ప్రభాతవార్త) :*

కొడ్వటూరు గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన దశదిన కర్మకు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే టి.రాజయ్య ఆదివారం బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామానికి వచ్చారు. ఈసందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సతీష్‌రెడ్డిని పరామర్శించారు.

# బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్: వనమా



కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త: కొత్తగూడెం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ పూర్తిగా బ్రహ్మాండంగా సక్సెస్ అయిందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఉదయం 10 గంటలకు చీమలదండు వలె ప్రతీ ఒక్కరు కదిలి వచ్చిన వారికి నేను ఎంతో రుణపడి ఉన్నాను. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానులతో కొత్తగూడెం సభ దద్దరిల్లింది. ఈ సభ కొత్తగూడెం చరిత్రలో లిఖించదగింది. నేను ఊహించిన దానికంటే ప్రజలు హాజరు కావడం నా విజయానికి నాంది. కొత్తగూడెం మొత్తం ప్రతీ బస్తీ, ప్రతీ పల్లె నుంచి సభకు హాజరుకావడం జీవితంలో మర్చిపోలేని సంఘటన. సీఎం గారు నన్ను ప్రత్యేకంగా అభినందించి 50 వేల చిలుకు మెజార్టీతో గెలుస్తానని నమ్మకం వచ్చింది. బందోబస్తు నిర్వహించిన పోలీసులకు నా కృతజ్ఞతలు.



## మాకు న్యాయం చేయండి సారూ...

**- సీఎం సభలో ప్లకార్డులతో కేటీపీఎస్ కారు డ్రైవర్లు**

కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త: "మేము కేటీపీఎస్‌లో హయర్ వెహికిల్ డ్రైవర్లుగా గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నాం... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2016 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ వరకు కేటీపీఎస్ కర్మాగారంలో ఎవరైతే కార్మికులు విధులు నిర్వహిస్తున్నారో వాళ్లందరినీ ఆర్టీజన్‌లుగా గుర్తించడం జరిగింది. ఆ ప్రక్రియలో హయర్ వెహికిల్ డ్రైవర్లుగా ఉన్న మాకు కేటీపీఎస్ యాజమాన్యం అన్యాయం చేసింది. ఆర్టీజన్లుగా గుర్తించడానికి యాజమాన్యం ఏవైతే విధివిధానాలను అర్హతలను రూపొందించిందో అటువంటి అన్ని అర్హతలను గేట్ పాస్, ఈపీఎస్, అగ్రిమెంట్, అన్యువల్ మెయింటినెన్స్ అన్ని మేము కలిగి ఉన్నాము. ఇలా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఈరోజు వరకు కేటీపీఎస్ యాజమాన్యం మాకు ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయానికి గురి చేస్తుంది. ఈ విషయమై ఇప్పటి వరకు గౌరవ యాజమాన్యానికి, గౌరవ ప్రజా ప్రతినిధులకు ఎంత మందిని కలిసినా మాకు న్యాయం జరగలేదు. మీరైనా మా గురించి ఆలోచించి మాకు న్యాయం చేయండి సారూ..." అంటూ కేటీపీఎస్‌లో పనిచేస్తున్న కారు డ్రైవర్లు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

## బీఆర్ఎస్ సభ బ్రహ్మాండంగా జరిగింది.. దిగ్విజయమైంది...

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



కొత్తగూడెంలో జరిగిన బీఆర్ఎస్ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ బ్రహ్మాండంగా జరిగింది... దిగ్విజయం అయిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. జనం స్వచ్ఛందంగా తండోపతండాలుగా తరలి వచ్చారు. పాటలు, నృత్యాలు, కేరింతలు, నినాదాలతో కొత్తగూడెం దద్దరిల్లింది. ఇది కొత్తగూడెం చరిత్రలో లిఖించదగింది. వనమా ఘన విజయం ఖాయమైంది.. ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. సుమారు 50 వేలకు పై చిలుకు ఓట్ల మెజారిటీ ఖాయం అని అన్నారు.



## సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం పలికిన చిన్ని

కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త: కొత్తగూడెంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేసిన సీఎంకేసీఆర్‌కు హెలిప్యాడ్ వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి కోనేరు సత్యనారాయణ (చిన్ని) పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోనేరు పూర్ణచందర్‌రావులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి జిల్లా పాఠశాలల స్విమ్మింగ్ ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 5 – ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14, అండర్ 17 బాలబాలికల స్విమ్మింగ్ ఎంపికలు ఈ నెల 6వ తేదీన సీఈఆర్ క్లబ్ కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న అండర్ 14, అండర్ 17 స్విమ్మింగ్ క్రీడాకారులు 6వ తేదీ ఉదయం 9 గంటలకు సీఈఆర్ క్లబ్ కొత్తగూడెంలో హాజరుకావాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే అండర్ 17 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరం 6వ తరగతి నుంచి ఇంటర్ ఫస్టియర్ చదువుతూ 1.1.2007 తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. 9.10 తరగతి చదివే వారు హెచ్ఎం ద్వారా స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకొని రావాలని చెప్పారు.



## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సైడ్‌లైట్స్

కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సభకు సంబం ధించిన సైడ్‌లైట్స్ ఇలా ఉన్నాయి..

-హెలీక్యాప్టర్ మధ్యాహ్నం 3 గంటలకు కొత్తగూడెం చేరుకుంది.

- ప్రగతి మైదానంలో 3.3 నిమిషాలకు ల్యాండ్ అయింది.
- 3.5 నిమిషాలకు సీఎం కాన్వాయ్ ప్రగతి మైదానం నుంచి ప్రకాశం స్టేడియంకు బయల్దేరింది.
- 3.12 గంటలకు స్టేజీ మీదకు సీఎం కేసీఆర్ వచ్చారు.
- 3.14 గంటలకు వనమా వెంకటేశ్వరరావు మాట్లాడారు.
- అనంతరం సీఎం కేసీఆర్ 3.23 గంటలకు మాట్లాడుతూ 3.46 గంటలకు కొనసాగింది. అక్కడి నుంచి ప్రగతి మైదానానికి 3.50 గంటలకు చేరుకున్నారు.
- 3.55 గంటలకు హెలీక్యాప్టర్ ఎక్కి ఖమ్మం సభకు బయల్దేరారు.
- ముందుగా ప్రగతి మైదానంలో 2 గంటల నుంచి 3 గంటల వరకు సీఎం కాన్వాయ్‌ని అధికారులు చెక్ చేశారు. సుమారు గంట సేపు చెకింగ్ కొనసాగింది.

## ఓ వైపు సీఎం ప్రసంగం.. మరో వైపు ఖాళీ కుర్చీలు



కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన సభావేదిక ఎక్కి ప్రసంగం మొదలు పెట్టి మాట్లాడుతున్న సమయంలో మరో వైపు ప్రజలు ఎవరికి వారు బయటికి వెళ్లిపోవడంతో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సీఎంసార్ మధ్యాహ్నం 12 గంటలకే వస్తారు.. అని ఉదయం పది గంటల నుంచే వచ్చిన జనం సాయంత్రం 3 గంటల తర్వాత ఆయన రావడంతో గంటల తరబడి నిరీక్షించి అసహనానికి గురయ్యారు. ఓ వైపు ఆకలి.. మరో వైపు ఉక్కపోత... దీంతో ప్రజలు ఏం చేయాలో తెలియక వెళ్లిపోయారు. దీంతో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. అనుకున్న స్థాయిలో సీఎం సభకు జనం రాలేదని పలువురు చెప్పుకుంటున్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గం నాకు జన్మభూమి

**- కేసీఆర్ మన ప్రాంతానికి రావడం అదృష్టం**

**- ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గం నాకు జన్మభూమి, కర్మభూమి ఈ కొత్తగూడెం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో పాటు పాల్గొన్న ఆయన ప్రసంగించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన నేను పాల్వంచలో సామాన్య వార్డు మెంబర్‌గా గెలిచి అక్కడనే పంచాయతీ సర్పంచ్‌గా, అక్కడనే మున్సిపల్ చైర్మన్‌గా, ఆ తర్వాత ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆర్టీసీ చైర్మన్‌గా, మరలా ఇప్పుడు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా నేను ఈ ప్రాంతానికి, ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటాను. ఎందుకంటే నేను సీఎం కేసీఆర్ గారు చేరదీశారు. నాకు ధైర్యం కల్పించారు. ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆయన తెలంగాణ సాధకుడు. ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ఆ నాడు తెలంగాణ సాధించిన మహనీయుడు మన ముఖ్యమంత్రి. ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఈ విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్లతో మరింత అభివృద్ధి పనులు చేపట్టాం. సీఎం కేసీఆర్‌ను అడిగిన వెంటనే నిధులను మంజూరు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులను ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఓసీ ప్రభావం వల్ల, రైల్వే నిర్వాసితులు మొత్తం 900 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించామని అన్నారు. పట్టణ ప్రజలకు కిన్నెరసాని తాగునీటిని అందిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ఇదోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

# ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, ఆర్ఓ ఖమ్మం, ఆదర్శ్ సురభి ఐఏఎస్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగిఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, ఆర్ఓ ఖమ్మం, ఆదర్శ్ సురభి ఐఏఎస్ అన్నారు. నియోజకవర్గ పోలింగ్ అధికారులకు, ఎన్ఎస్పీ ప్రభుత్వ పాఠశాలలో ఖమ్మం నియోజకవర్గ పోలీంగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మూడు రోజుల క్రితం జరిగినటువంటి శిక్షనా కార్యక్రమానికి హాజరు కాలేనటువంటి వారందరికీ ఆదివారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణకు హాజరైన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ.. 112 ఖమ్మం ఎన్నికల



నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి అనే దానిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి మాక్ పోల్ నిర్వహించాని, మాక్ పోల్ నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల మార్క్ జాబితాపై జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల విధులను సంబంధించి ప్రతి విషయాలు బుక్ లెట్ రూపంలో అందించడం జరిగిందని, అట్టి వాటిని చదువుకొని అవగాహన పొందాలన్నారు. చెక్ లిస్ట్ ఇవ్వడం జరుగుతుందని, చెక్ లిస్ట్ ప్రకారం వెళ్లాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి రెండో శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఓ ఈవిఎంల హ్యాండ్స్ శిక్షణను పరిశీలించి, వారికి అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, విధులు అప్రమత్తంగా చేపట్టాలని ఆర్ఓ ఆదర్శ్ సురభి ఐఏఎస్ అన్నారు.






## ఓటర్లలో చైతన్యం నింపుతున్న కళాకారులు

**ఖమ్మం,నవంబర్ 5, ప్రభాతవార్త ః**

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాల మేరకు ఓటరు చైతన్య రథం ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు ఓటర్లలో తమ ఆట,పాటల ద్వారా చైతన్యం కలిగిస్తున్నారు. ఆదివారం లకారం, ట్యాంక్‌బండ్ వద్ద సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు విలువ, ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పాటలు, నాటిక ద్వారా ప్రజలకు వివరించారు. ఓటు హక్కు సామాన్యుని చేతిలో వజ్రాయుధంలాంటిదని, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు వేయాలని ప్రజలకు పాటల ద్వారా పిలుపునిచ్చారు. డబ్బు, మద్యం, ఏలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, నైతికంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాకారులు ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈసందర్భంగా సుధాకర్, ముత్తయ్యల సారధ్యంలోని కళాబృందాలు ఆదివారం రాత్రి లకారం ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శనలు చేశారు.

# మైక్ ముందు ఐదు నిమిషాలు మాట్లాడలేని వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించారు

**-పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం రూరల్/తిరుమలాయపాలెం :**

మైక్ ముందు ఐదు నిమిషాలు మాట్లాడలేని వ్యక్తిని శాసనసభ్యుడిగా మీరు గెలిపించారని, అలాంటి వ్యక్తి మిమ్మల్ని కాదని అధికారం కోసం పార్టీ మారడు. అలాంటి వ్యక్తికి అవకాశం కల్పించిన మీరు నిత్యం మీ క్షేమమే నా క్షేమంగా భావించే నాకు కూడా మీ సహకారం అందించాలని... మీ సహకారంతో పాలేరు నియోజకవర్గంలో గెలిచి ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం ఎస్ఆర్ కన్వేన్షన్‌లో, తిరుమలాయపాలెం మండల బూత్ సమావేశం ఓ బూత్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. మీరు కష్టపడి గెలిపించిన వ్యక్తి పార్టీలో నుంచి బయటకు పోయి ఆయన అనుచరులతో మిమ్మల్ని ఇబ్బందులు పెట్టాడని విమర్శించారు. గతంలో చేసిన తప్పును మళ్లీ పునరావృతం చేయవద్దని, మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏ ప్రలోభాలకు, ఎవరి బెదిరింపులకు భయపడొద్దని అన్నారు. త్వరలో జరగబోయే కురుక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ



తెలంగాణ రాష్ట్రంలో 70 నుంచి 78 సీట్లతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయం ఇంకా 23 రోజులు మాత్రమే ఉందని, కార్యకర్తలు కష్టపడండి. మీ కష్టాలు తీర్చే బాధ్యత తనదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడయినా ఎవరు ఎదురొచ్చినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరని అన్నారు.

**తొండ ముదిరి ఊసరవెల్లిలాగా తయారయ్యింది -మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**

ప్రస్తుతం రాష్ట్రంలో దుర్మార్గమైన ప్రభుత్వం నడుస్తుందని, తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు కేసీఆర్ కుటుంబం అవినీతిలో ఆరితేరి పోయిందని, అది ఇప్పుడు శివలింగం మీద తేలులా తయారయ్యిందని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అబ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఒకనాడు కరువుతో అల్లాడిపోయిన పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానన్నారు. అంత అభివృద్ధి చేసిన నన్ను కొంతమంది దుర్మార్గులు పార్టీకి వెన్నుపోటు పొడిచి ఓడించారన్నారు నాడు కాంగ్రెస్ పార్టీలో మీరు కష్టపడి గెలిపించిన ఎమ్మెల్యే కేసీఆర్‌కి అమ్ముడుపోయి పార్టీకి ద్రోహం చేశాడని విమర్శించారు. నియోజకవర్గాన్ని నలుగురు సామంత రాజులకు అప్పజెప్పి వాల్లు చేసే అరాచకాలను ఈ ఐదెండ్లు చోద్యం చూస్తూ కూర్చున్నాడని అన్నారు. ఇంత పెద్ద సమావేశంలో తమ్మినేని కృష్ణయ్య లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని, ఆయన ఆశయాలను సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మానుకొండ రాధాకిషోర్, పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం ఎను, రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

**చిరకాల మిత్రులతో కలిసి మద్దతు ఇవ్వాలని అభ్యర్థన**

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 5:**



తెలుగుదేశం పార్టీ నాయకుల పాత స్నేహాన్ని దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలు పార్టీ అభిమానుల్ని కలిసి ఈ నెల 30వ తేదీన జరుగనున్న ఎన్నికల పోలింగ్‌లో తనకు మద్దతు ఇవ్వాలని చిరకాల మిత్రుడితో ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థించారు. ఆదివారం నగరంలోని తెదేపా కార్యాలయంలోకి వెళ్లిన తుమ్మలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథంను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ మేరకు తన పూర్వపు మిత్రులు నాయకులు తుమ్మలను ఆప్యాయంగా పలుకరించి ఖమ్మంలో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే తనకు తెదేపా శ్రేణులు సహకరించా గెలుపుకు దోహదపడాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి అయినప్పటికి తుమ్మల తెదేపా కార్యాలయానికి వెళ్లడంతో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలంగాణాలో పోటీ చేయకపోవడం నేపథ్యంలో పరోక్షంగా కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్న తీరు తుమ్మల కలయికతో బలపడిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెదేపా, కాంగ్రెస్ నాయకులు కేతినేని హరీష్, భైరు అప్పారావు, వడ్డూరి బాబు, చల్లగుండ్ల జ్యోతిబస్, కన్నేటి పృథ్వి, రేమళ్ళ వెంకన్న, బాలసాని లక్ష్మీనారాయణ, సాదు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి, మానుకొండ రాధాకిశోర్, మిక్కిలినేని నరేంద్ర కూడా పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీ బందోబస్తు

**కొత్తగూడెం క్రైం, నవంబర్ 5 – ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్త గూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు బందోబస్తును కల్పించి ట్రాఫిక్ నియంత్రణను పోలీసులు విజయవంతంగా నిర్వహించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించను న్న సభ కారణంగా సభకు సీఎం కేసీఆర్ రానుండటంతో ఎమ్మెల్యే అనుచరులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సుమారు వేలాదిగా ప్రజలు తరలి రావడంతో ఆయా చుట్టు పక్కల ప్రాంతాలు వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పరిధిలోని ప్రాంతాల్లో ప్రజలకు ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందసునత చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం నుంచి ఖమ్మం వైపు వెళ్లే వాహనాలకు కొత్తగూడెం పట్టణంలోకి మద్యా హ్నం 12 గంటల నుంచి సాయంకాలం 4 గంట ల వరకు అనుమతులు లేకపోవడంతో తెలియక వచ్చిన ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. భద్రాచలం నుంచి పాల్వంచ మీదుగా టేకులపల్లి, ఇల్లెందు నుంచి ఖమ్మం వెళ్లాలని, భద్రాచలం నుంచి విజయవాడ వెళ్లే వాహనాలు పాల్వంచ నుంచి దమ్మపేట రోడ్ మాదారం, అన్న పురెడ్డిపల్లి, ఎర్రగుంట వద్ద విజయవాడ రోడ్‌కు చేరుకొని వెళ్లాలని సూచించడంతో ట్రాఫిక్ ఆంక్షలు పోలీసులుఅ మలు చేశారు. సభ జరగ డానికి ముందు 11 గంటల



పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించడం విజయవాడ నుంచి రుద్ర ంపూర్, రామవరం మీదుగా వచ్చే వాహ నాలను సింగరేణి హెడానఫీస్ ఎదురుగా బారికేడ్లను పెట్టి మెయిన్ ఆస్పత్రి ఏరియా మీదుగా పాత కొత్తగూడెం నుంచి నవభారత్ పాల్వంచకు వెళ్లాలని చెప్పారు. బస్టాండ్ సెంటర్‌కు రాకుండా, పోస్టాఫీస్ సెంటర్‌కు వాహనాలను రాకుండా ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. సీఎం పర్యటనకు ముందు వారం నుంచి పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించడంలో సఫలం కావడంతో ప్రయా ణీకులు, ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి అవసరం ఉన్న వారు మాత్రమే బయటకు రావడం జరిగింది.




# ఈ నెల 13న ప్రజా ఆశీర్వాద సభ జయప్రదం చేయాలి

**-ప్రభుత్వ విప్, పినపాక**

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 5 :*

ఈ నెల 13న పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి పెద్ద ఎత్తు ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడో సారి మీ ముందుకు వస్తున్న నిండు మనస్సుతో తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రజా



ఆశీర్వాద సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రతి బూత్ నుండి 200 పైచిలుకు కార్యకర్తలను సభకు తరలి రానున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీవెంకటేశుని ఆలయంలో టీబీజీకేఎస్ ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 5 :*



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మూడో సారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో పీవీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆదివారం తెలిపారు. అనంతరం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికీ ప్రచారం ప్రారంభించి, ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, వర్మ, కాపా శివాజీ, బానోతు కృష్ణ, కీసర శ్రీనివాసరెడ్డి, కలగూర శంకర్, సీహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 5 :*



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పూలమార్కెట్ సెంటర్‌లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముఖ్యమంగా హెల్త్ క్యాంపులో షుగర్ నిర్ధారణ పరీక్షలు చేసి ఆహారం, జీవన విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరాహుస్సేన్, డిస్ట్రిక్ చైర్ పర్సన్ డాక్టర్ దుస్సా సమ్మయ్య, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

*అశ్వాపురం,నవంబర్05,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మల్లెల మడుగులో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకుచెందిన 30కుటుంబాలు ఆదివారం ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి బ్రహ్మయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబానికి వేల కోట్ల రూపాయల లబ్ది జరిగిందని,30న జరిగే ఎన్నికలలో బీఆర్ఎస్‌కు తగిన బుద్ది చెప్పాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే ఆరు గ్యారెంటీల గురించి వివరించారు.హస్తం గుర్తుకు ఓటేసి పాయం వెంకటేశ్వర్లును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల ప్రయాణంకు అద్దె బస్సులు

**-మణుగూరు డీపో మేనేజర్ టి.స్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 5 :*



అయ్యప్ప భక్తులకు అద్దె ప్రాతిపాదికన ఆర్టీసీ బస్సులు ఇవ్వబడునని మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన ఆదివారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో అద్దె బస్సులను అయ్యప్ప స్వాములకు ఈ నెలతోపాటు డిసెంబర్, జనవరి నెలలో అయ్యప్ప భక్తులకు మాలధారణ తర్వాత స్వామి వారిని దర్శించుకునేందుకు శబరిమలై వెళ్లేందుకు అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అయ్యప్ప భక్తులు ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి నష్టపోకుండా సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులు ముందస్తుగా బుక్ చేసుకోవాలని అన్నారు. ఆర్టీసీ బస్ బుక్ చేసుకున్న వారికే 5గురికి ఉచిత ప్రయాణం చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఒకటి కంటే ఎక్కువ బస్సులు బుక్ చేసుకున్న వారికి ప్రయాణం రోజులకు రోజుకి రూ.300 చొప్పున పారితోషకం ఇవ్వబడుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాని ఆయన తెలిపారు.

## మణుగూరు-బీటీపీఎస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**-ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**-సీపీఐ(ఎంఎల్) ప్రజాపందా డివిజన్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 5 :*



మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో గుంతలు పూడ్చాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపందా మణుగూరు డివిజన్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రయాణికులు, వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. రోడ్డుపై కంకర, యాష్ పోయడంతో దుమ్ముతో ప్రజలు అనారోగ్యం పాలవు అవుతున్నారని అన్నారు. మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు నిత్యం వందలాది బొగ్గు టిప్పర్లు ఇతర వాహనాలు తిరగడం వల్ల రోడ్డు అధ్వానంగా గుంతలమయంగా మారిందని అన్నారు. దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు మొద్దు నిద్ర వీడి నూతన రోడ్డు లేదా గుంతలు పూడ్చివేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని సంఘాలు, పార్టీలను కులుపుకుని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

*భూపాలపల్లి, నవంబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంపిపి మండల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గొర్లవీడు గ్రామానికి చెందిన శ్రీకాంత్, కొనుపుల హరీష్ ఆధ్వర్యంలో నాయకులు కండువా కప్పుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు పిసగాని నర్సయ్య, బొనగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాయం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

*పినపాక, నవంబర్ 05, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. పాయం మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా దుగినేపల్లి గ్రామం చేరుకుని పార్టీ కార్యాలయాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. దుగినేపల్లి నుంచి ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు వరకు పాయంతో కలిసి కార్యకర్తలు అభిమానులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. దుగినేపల్లి, చెగర్సాల, జానంపేట గ్రామాల్లో ఎంపిటిసి పోలిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో భారీ చేరికలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పాయం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేశారని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోగా ఇచ్చిన నోటిఫికేషన్ అందని ద్రాక్షగా చేశారని విమర్శించారు. రైతులకు అందించాల్సిన సబ్సిడీలు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు కొత్త రేషన్ కార్డులు, పేదలకు ఇల్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆదరణతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలిపోయిన శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గోడిశాల రామనాథం, జానంపేట ఎంపిటిసి పోలిశెట్టి హరీష్, పోట్లపల్లి సర్పంచ్ తోలెం కళ్యాణి, ఉప సర్పంచ్ కస్తూరి లింగయ్య, ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పెరం వెంకటేశ్వర్లు, సూరెడ్డి తిరుపతి రెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, పరిమి వెంకటేశ్వర్లు, పొనగోటి చంద్రరావు, కొమరం రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పద్మశాలీల బలాన్ని ఐక్యతతో చాటుదాం

**పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు మోత్కూరి**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో, జిల్లాలో, ఇల్లెందు నియోజకవర్గంలో పద్మశాలీల బలాన్ని ఐక్యతతో ఉంటేనే చాటగలమని అందుకూ ప్రతి ఒక్క పద్మశాలీ కలసికట్టుగా చైతన్యంతో ముందుకు రావాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు మోత్కూరి ధర్మయ్య అన్నారు. ఇల్లెందు మండలంలోని రొంపేడు చెక్‌పోస్టు సమీపంలోని మామిడితోటలో ఏర్పాటు చేసిన పద్మశాలీల పట్టణ, మండల వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పద్మశాలీలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే మార్చుకుంటున్నాయన్నారు. మనలో ఐక్యతను దెబ్బతీసేందుకు చేసే కుట్రలను అందరం కలసికట్టుగా తిప్పికొట్టినప్పుడే మన శక్తి బయటకు వస్తుందన్నారు. ఇల్లెందు ప్రాంతంలో గడిచిన ఐదేళ్లలో సంఘం కార్యకలాపాలు కేవలం కొందరి చేతుల్లోనే





ఉండటం వల్ల సంఘం అభివృద్ధి కుంటుపడిందన్నారు. కులబాంధవ్యులతో ఎటువంటి చర్చలు జరపకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల సంఘం సభ్యులు సమస్యలతో వెళ్లినా పెడచెవిన పెట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దత్తు ఇస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే సంఘం భవనంకోసం ఎకరం భూమి, రూ.50లక్షలు ఇస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో దాటవేసే ధోరణితో ఇచ్చే హామీలకు లోబడి ఓట్లు వేయొద్దని సూచించారు. ఎవరైతే సంఘం అభివృద్ధికి ఖచ్చితమైన హామీ ఇస్తారో వారికే సంఘం మద్దతు తెలుపుతుందని అన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని అంతే కాకుండా ఎన్నికలలో నిలబడిన పద్మశాలీల గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి లక్ష్మీనారాయణ, గోచికొండ సత్యనారాయణ, వై.నారాయణ, దోమల శేఖరయ్య, ఎస్.రమేశ్, గోచికొండ శ్రీదేవి, శ్యామల మాధవి, సీహెచ్ క్రిష్ణ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## మ్యానిఫెస్టోకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్రం అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అమలుతో తమ జీవితాలు మారుతాయని భావించి వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జడ్పీచైర్మన్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లెందు కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో బయ్యారం మండలంనకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ గుగులోత్ లాల్‌సింగ్, పొడుగు ముత్తయ్య, పొడుగు రమేశ్, రాములు, కోరం బిక్షం, సేవ్య, జీవ ,లచ్చిరాం, శివ, మంగీలాల్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని త్వరలో మరింత మంది చేరే అవకాశం లేకపోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు ఈ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రసమల్ల నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ సనప సోమేశ్, సర్పంచ్ గలిగే వెంకన్న, ఉపసర్పంచ్ రమేశ్, మాజీ సర్పంచ్ శ్రీను, పూసం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి కేసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలి



మహబూబాబాద్, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రి చేయాలని మానుకోట బిఆర్ఎస్ ఎన్నికల పరిశీలకులు, బిఆర్ఎస్ మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నల్లేరుమీద నడకలాంటిదన్నారు. సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఒక్కొ ఇంటికి తొమ్మిది పథకాలు అందించిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. మహబూబాబాద్ అభివృద్ధి చెందిందంటే అది శంకర్‌నాయక్ ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. రాష్ట్రంలో 119సీట్లకు గాను అందులో 85సీట్లు వస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన అభివృద్ధి పనులు ఉంటే శంకర్‌నాయక్ గెలిచిన తర్వాత వాటన్నింటిని పూర్తి చేస్తామన్నారు. హైద్రాబాద్‌లో ఎస్ఎన్ఆర్ శామీర్‌పేట్‌లో గిరిజన ఆశీర్వాద సభలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, గద్దె రవి తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కులకై సంతకాల సేకరణ

మహబూబాబాద్, ప్రభాతవార్త

కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి మహబూబాబాద్‌జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గుమ్ముడూర్ ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి సంతకం దళిత ఉద్యమనేత సూర్ణపు సోమయ్య చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు, గిరిజనులు, మహిళలు ఇతర పేదలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ రాష్ట్రపతికి అందించడానికి జరిగే సంతకాల సేకరణను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చుపెట్టే ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రమోషన్‌లో రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రులు వసూలు చేస్తున్న ఫీజల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఫలితంగా పేదలు నాణ్యమైన విద్య, వైద్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రక్షణతో కూడిన పనులే ఉద్యోగుల భవిష్యత్తుకు పునాది: జీఎం జాన్ ఆనంద్



ఇల్లందు,అర్బన్,నవంబర5, ప్రబాతవార్త:

ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న సింగరేణి సంస్థలోని ప్రతి ఉద్యోగి కార్మికుడు తప్పని సరిగా విధి నిర్వహనలో రక్షణ పరికరాలను ధరించాలినిఅప్పడే వారితో పాటు సంస్థకు భవిష్యత్తు ఉంటుందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఆదివారం సీహెచ్‌పీలో నిర్వహించిన 54 రక్షణ వారోత్సవాలఅవగాహన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ,ప్రతి కార్మికుడు వ్యక్తిగ గత భద్రతను పాటీస్తు విధులు నిర్వహించాలన్నారు.ఇంటి వద్ద నుంచివిధులకు ఏలా హజరైయ్యారో అదే విధంగ తిరిగి జాగ్రత్తగ ఇంటింకి చేరుకోవాలన్నారు.అప్పడే అ కుటుంబంతోపాటు యాజమాన్యం సైతం సంతోషంగా ఉంటుందన్నరు.కార్యాక్రమం ప్రారంభానికి ముందు రక్షణ వారోత్సవాల జెండాను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసు,అంజనేయప్రసాద్,నరేందర్,వెంకటేశ్వర్లు,నరసింహరాజు,క్రిష్టఫర్,అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నరు.

## వైఎస్ఆర్‌టీపీకి రాజీనామా



ఇల్లందు,అర్బన్,నవంబర5, ప్రబాతవార్త:

వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి షర్మిలా త్వరలో జరిగే ఎన్నిల నుంచి వైదోలగటంతో పాటు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించటం పట్ల ఆవేదన చెందితాము వైఎస్ఆర్‌టీపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆపార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగారాపు రాములు,ఆశోక్ లోథ్ తదితరులు తెలిపారు.ఈ మేరకుఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ,ప్రస్తుత పాలక ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలను ఎండగడుతూ,రాష్ట్ర వ్యాపితంగ పాదయాత్ర చేసిన షర్మిల ఇలా ఏకపక్షంగ నిర్ణయం తీసుకోవటం ఏమిటో అర్థం కావటం లేదన్నరు.అమెనిర్ణయన్నా తాము పుర్తిగా వ్యతిరేకిస్తు పార్టీకి నియోజకవర్గ వ్యాపితంగ అన్ని మండలాల అధ్యక్షులు రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తు కార్యచరణను త్వరలో తెలుపుతామాన్నరు. ఈ సమావేశంలో నజర్,మదారబీ, జమీల్,థశరద్,ఫయాజ్,కిరన్,నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గోచికొండ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గోచికొండ సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రొంపేడు సమీపంలోని మామడితోటలో పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులుగా వలుపదాశి శంకరలింగం, గౌరవ సలహాదారులుగా సిరిమల్లి రమేశ్, పరూర్తి నర్సయ్య, కందికట్ల సాంబయ్య, అధ్యక్షడిగా గోచికొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దోమల మహేశ్, ఉపాధ్యక్షులుగా సిరిమల్ల రాజు, ఆడపె నర్సింహారావు, కోట కిషోర్, సిరిమల్ల నాగరాజు, చిలువేరు రమేశ్, కార్యదర్శులుగా జోగు సతీశ్, పర్స రాధాకృష్ణ, యెలిదండి శివకుమార్, గోచికొండ సంజయ్, కండికట్ల బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పలుపదాశి రాజు, గోచికొండ ఈశ్వర్‌రావు, వడికి చర్ల రాహుల్, రచ్చ రాంచందర్, కర్నాటి వెకంటరాజు, చెన్నూరి సురేశ్, బొద్దుల విశ్వనాథం, రావూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

### పట్టణ నూతన మహిళా కమిటి..

పద్మశాలి సంఘం పట్టణ నూతన మహిళాకమిటీని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణ అధ్యక్షురాలిగా సామల మాదవి, ప్రధాన కార్యదర్శిగా గడదాశి వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా గోచికొండ శ్రీదేవి, సిరిమల్ల పల్లవి ఎన్నికయ్యరు.

## వీరేశం గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రామన్నపేట, నవంబరు5 ప్రభాతవార్త

నకిరేకల కాంగ్రెస్ పార్టి ఎన్నికల అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు పర్వేజ్ కొన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిదానపల్లి సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డితో సహా 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టిలో చేరారు.

# ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్‌కే ఉంది

## - ఆత్మీయ సమ్మేళనంలో నామా





అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త

ప్రజలను ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కు మాత్రమే ఉందని, గడిచిన కాలంలో పల్లెల్లో అభివృద్ధినిచూసి ఓటు వేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోమండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయసమ్మేళనంలో ముఖ్య అతిధిగా పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలతో మమేకం అయ్యేందుకే ఈ ఆత్మీయసమ్మేళనం ఏర్పాటు చేయటం జరిగిందని, కోపతాపాలను పక్కన పెట్టి బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని, కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని, కాంగ్రెస్, బిజేపి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాయని, ఆ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం ఎలా ఉండేది, కేసిఆర్ ప్రభుత్వంలో ఎలా ఉందో ప్రజలకు అర్ధమయ్యేలా వివరిస్తూ ప్రచారం కొనసాగించాలని దిశానిర్ధేశం చేశారు. మన ఉద్యేశ ్యం కేసిఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయటమే అన్నారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన 800 కోట్ల నిధులతోనియోజకవర్గంలోని ప్రతి పల్లెల్లో అభివృద్ధి పనులు చేయటం జరిగిందని, అభివృద్ధిని చూసి తనకు ఓటు వెయ్యాని కోరారు. ఈ సమ్మేళనంలో బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పల వెంకటరమణ, ఎంపిపిలలిత, జడ్పీటిసి లాలమ్మ, వైస్ ఎంపిపి రామారావు, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మునుగోడుపైనే అందరి దృష్టి

## -అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం *-1967లో* మునుగోడు నియోజకవర్గం ఏర్పాటు

ప్రభాతవార్త సూర్యాపేట:

నల ్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర ్గంలో అభ్యర్ధులు హోరాహోరీ ప్రచారం చేపట్టారు. అందరి దృష్టి మునుగోడు నియోజకవర్గంపైనే ఉంది. 1967లో నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుండి నియోజవర్గంలో వివిధ పార్టీల అభ్యర్ధులు ఎన్నికల్లో తమ అధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బిఆర్ఎస్, బిఎస్పీ, కాంగ్రెస్ అభ్యర్ధులు ఖరారు కావడంతో ప్రచారం ముమ్మరం చేశారు. వామపక్షాలకు సంబందించి సిపిఐ అభ్యర్ధిని నేటికి ఖరారు చేయలేదు. బిజెపి కూడా అభ్యర్ధిని అధికారికంగా ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. రెండు రోజులుగా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్నప్పటికి సిపిఐ, బిజెపి అభ ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆశావాహులు నిరాశ చెందుతున్నారు. ఒకవైపు ప్రచారం చేస్తున్నప్పటికి అభ్యర్థులను ప్రకటించకపోవడం కొంత మేరకు పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. కా ంగ్రెస్ అభ్యర్ధి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2009లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా గెలుపొందారు. 2014లో మునుగోడు నుండి మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో ఎమ్మెల్యేగా గెలుపొంది 2022లో రాజీనామా చేసి బిజెపిలో చేరారు. దీంతో ఉప ఎన్నిక నిర్వహించారు. అదే సంవత్స రం అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై విజయం సాధించారు. ఇటీవల కాలంలో రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తిరిగి మునుగోడు నుంచి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న సమస్యలు అన్ని పరిష్కరిస్తాని ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను ఇంటింటికి తెలియపరుస్తున్నారు. కాంగ్రెస్ హాయంలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. తనను ఆశ్వీరదించాలని ఓటర్లను అభ్యర్ధిస్తూ ప్రచారం ముమ్మరం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 2022 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొంది, తిరిగి బరిలో నిలిచారు. పార్టీ మెనిఫెస్టోను విస ్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొంది చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ తనను ఆశ్వీరదిస్తే మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేస్తానని ఓటర్లను అభ్యర్ధిస్తున్నారు. ప్రచార రథాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలల్లో పర్యటిస్తున్నారు. బిఎస్పి అభ్యర్ధి అందోజు శంకరాచారి ఉప ఎన్నికలో ్ల పోటీ చేశారు. 4,500ఓట్లు సాధించారు. ఆయన సేవలను గుర్తించిన బిఎస్పి పార్టీ అదిష్టానం తిరిగి ఎని ్నకల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. ఊరూరా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆయా పార్టీల అభ్యర్ధులు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ప్రజలకు హామీలను ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరుగుతుంది. సిపిఐ, బిజెపి అభ్యర్థులను ప్రకటిస్తే ప్రచారం మరింత ఊపందుకోనుంది. ఉప ఎన్నికల్లో వామపక్షాలు, బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చాయి. ప్రస్తుతం ఒంటరిగానే పోటీకి దిగుతుండటంతో ఆయా పార్టీ అభ్యర్థుల మధ్య ఉత్కంఠ పోరు జరుగనుంది. బిజెపి నుంచి పలువురు అభ్యర్ధులు టిక్కెట్ల కోసం పోటీపడుతున్నారు. ప్రచారం కొనసాగిస్తున్నప్పటికి అధికారికంగా అభ్యర్థులను మాత్రం ప్రకటించలేదు. మునుగోడు నియోజకవర్గంలో చండూరు, మర్రిగూడెం, నాంపల్లి, గట్టుప్పల్, సంస్థానారాయణపురం, చౌటుప్పల్ మండలాలు ఉన్నాయి. నియోజకవర్గంలో 2,50,965మంది ఓటర్లు ఉనా ్నరు. పురుషులు 1,25,504, మహిళలు 1,25,452, థర్డ్ జెండర్స్ నలుగురు ఉన్నారు. 1967లో నియోజకవర్గం ఏర్పాటు అయింది. ఇప్పటి వరకు జరిగిన 10 ఎన్నికల్లో 5సార్లు కాంగ్రెస్, మరో ఐదుసార్లు సిపిఐ గెలుచుకున్నాయి. ఉప ఎన్నికల్లో మాత్రం బిఆర్ఎస్ అభ్యర్ధి గెలిచిన సంగతి తెలిసిందే. 1967, 1972, 1978, 1983 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు కాంగ్రెస్ తరపున పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఎన్నికైయ్యారు. 1985, 1989, 1994లో సిపిఐ నుంచి ఉజ్జని నారాయణరావు గెలుపొందారు. 1999లో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, 2004 పల్లా వెంకట్‌రెడ్డి, 2009లో ఉజ్జని యాదగిరిరావు గెలుపొందారు. మునుగోడు నియోజకవర్గంలో హెమాహేమీలు ఉండటంతో వివిధ పార్టీల మధ్య ఎన్నికల ప్రచారం హోరాహోరీగా కొనసాగుతుంది. ప్రజలు ఎవ్వరిని ఆశ్వీరదిస్తారో

### ఓటు ఉందో లేదో చరవాణిలోనే చెక్ చేసుకోండిలా...

చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త:

10 వ తేదీ వరకు ఎన్నికల అధికారులు పేర్లు పరిశీలించుకోవాలని సూచించారు. జాబితా కోసం ఎక్కడికి వెళ్ళే పని లేకుండా చేతిలో ఉన్న చరవాణి ద్వారా తెలుసుకోవచ్చు. గూగుల్‌లో ఎలక్టోరల్ సెర్చ్ ఈసిఐ గొ. ఇన్ వెబ్ పేజీలో రాష్ట్రం, జిల్లా నియోజకవర్గం ఎంపిక చేసుకొని మీ పేరు లేదా ఫోన్ నెంబర్ లేదా, ఓటరు ఎపిక్ నెంబర్ నమోదు చేస్తే మీ పేరు ఉందో లేదో ఇట్టే తెలిసి పోతుంది.




### పార్కెలగండిలో ఖోఖో క్రీడా ఎంపికలు

#### రాష్ట్రస్థాయి పోటీలకు 15 మంది ఎంపిక



దమ్మపేట, నవంబర్ 5 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పార్కెలగండి గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి బాలుర ఖోఖో క్రీడా జట్ల ఎంపికలు జరిగాయి. ఉమ్మడిఖమ్మం



జిల్లా ఖోఖో క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంతో ఆసక్తిగా జరిగిన ఈ క్రీడా ఎంపికల్లో అత్యంత ప్రతిభ కనబరచిన 15 మంది క్రీడాకారులను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ ఎంపికైన 15 మంది విద్యార్థులు ఈనెల 15,15,17 తేదీల్లో మెదక్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బి గోపాలరావు, ఎస్ రామారావు, పి పవన్ కుమార్, కె వెంకటేశ్వర్లు, కె రామ్‌దాస్, ఎ కృష్ణ, సమ్మయ్య, ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### మాదిగల విశ్వరూప మహాసభ జయప్రదం చేయాలి



దమ్మపేట, నవంబర్ 5 ప్రభాతవార్త:

ఈనెల 11న హైదరాబాద్‌లో రిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వరరావు, కొలికపోగు కాంతారావులు పిలుపునిచ్చారు. ఆదివారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 29ఏళ్ళుగా ఉద్యమం జరుగుతున్నప్పటికి రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారం వచ్చాక వర్గీకరణచేయకుండా మాదిగలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు ముసల య్య, సొరకాయల సీతారాఉలు, రాయల పుల్లారావు, రావూర వీరయ్య, అశోక్, కొండయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువు నవంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవిష్ణుసహస్రనామ పారాయణ ములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, పల్లకీసేవలు, విశేష పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొనా ్నరు.




# మళ్లీ వస్తున్నా-నన్ను ఆశీర్వదించండి

### ప్రజలతోనే ఉంటా...నా బలం ప్రజలే

### బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

వైరా,నవంబర్05,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల నందు బానోతు మదన్‌లాల్ సుడిగాలి పర్యటన చేశారు. ప్రసంగంలో మాట్లాడుతూ మదన్‌లాల్ నా బలం ప్రజలే నా ధైర్యం ప్రజలే నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటాను, ప్రజల మధ్యనే తిరుగుతానని వైరా నియోజకవర్గ



బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలో 20, 1,2,3,4, వార్డుల్లో ప్రచారాన్ని మదన్‌లాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్‌కు 20వ వార్డులో పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికి హారతి ఇచ్చి నుదిటి తిలకం దిదానదరు. అనంతరం అక్కడున్న ఆంజనేయస్వామి ఆలయంలో మదన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. 1వ వార్డులో ఎమ్మెల్యే రాములునాయక్ ప్రచారంలో మదన్‌లాల్‌తో కలిసి పాల్గొన్నారు. చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు మదన్‌లాల్ నిర్వహించారు.



అనంతరం పలుచోట్ల మదన్‌లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలే నాకు బలం, ధైర్యం అని అన్నారు. వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అక్కున చేర్చుకొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నన్ను దీవించండి అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు ప్రజల మధ్య తిరుగుతూ ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధి ఆకాంక్షగా పనిచేస్తానని తెలిపారు. 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చేసిందేమి లేదని, ఇప్పుడు ఆరు గ్యారంటీల పేరుతో అసలు గ్యారంటీ లేనివిధంగా మాట్లాడుతున్నారని అన్నారు. 60 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్మరని, ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు కోతలు లేవని, విత్తనాల ఇబ్బంది లేదని, ఎరువులు కొరత లేదని, పెంచన్‌లకు డోకా లేదని, రైతులకు ఇబ్బంది లేదని, అలా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఒక్కసారి ఆలోచించండి, కెసిఆర్ అభివృద్ధిని చూడండి నన్ను ఆశీర్వదించండి, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి అని మదన్‌లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వనమా చిన్ని, మెదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని రాంనారాయణ, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, కౌన్సిలర్లు మరికంటి దేడికుమారి, ఏదునూరు పద్మజ, మాదినేని సునీతప్రసాద్, దారెల్లి పవిత్రకుమారి, డాక్టర్ దారెల్లి కోటయ్య, తన్నీరు జ్యోతి, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, కోఆప్షన్ సభ్యులు అప్పం



సురేష్, బీబాసాహెబ్, కొత్తా వెంకటేశ్వరరావు, ఏదునూరు శ్రీనివాసరావు, మరికంటి శివ, లగడపాటి ప్రభాకర్‌రావు, తన్నీరు నాగేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, ఏనుగు హనుమంతరావు, నల్లబోలు వెంకటరెడ్డి, పాషా, ఆదూరి ప్రేమ్‌కుమార్, మూల దుర్గాప్రసాద్, సుబ్బారావు, మోటపోతుల సురేష్, మదుపల్లి కృష్ణ, నల్గొండ నాని, పుప్పాల అనంతరామయ్య, తన్నీరు కిషోర్, వల్లెపు రాము, బత్తుల లింగారావు, వేముల రవి, గుజ్జర్లపూడి దేవరాజు, బత్తుల వెంకటేష్, మాదినేని లక్ష్మణ్, యండ్రాతి గోపాలరావు, నందిగామ మనోహర్, ఏలూరు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: కృష్ణమూర్తి

వైరా,నవంబర్05,(ప్రభాతవార్త):



వైరా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించిన జిల్లా పార్టీ నాయకత్వానికి, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, రవిచంద్ర, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌లకు నియోజకవర్గ ఎనిననకల సమన్వయకర్త బోయినపల్లి కృష్ణమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సంక్షేమ పాలన దిశగా అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, పార్టీ అధినేత ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వారు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో 35 కుటుంబాలు చేరిక



వైరా,నవంబర్05,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీలో 35 మంది హమాలి కార్మికుల కుటుంబాలు ఆదివారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని, కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని మదన్‌లాల్ తెలిపారు. మదుపల్లి గిరి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో మదుపల్లి వెంకటేశ్వర్లు, మదుపల్లి నర్సింహారావు, శివరాంపురం క్రిష్ణ, అక్కిశెట్టి క్రిష్ణారావు, ఇమ్మడి సైదులు, లింగయ్య, శివ, రంగయ్య, అక్బర్, రామ్మూర్తి, రామకృష్ణ, నాగిలిగొండ లింగయ్య, కె.శ్రీను, ఎన్.శ్రీను, తాటిపూడి భద్రం, జె.శ్రీను, జీవరత్నం, ఎం.సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పలువురు టీఆర్ఎస్ నేతలు

కారేపల్లి, నవంబర్ 5, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీ పథకాలను ప్రజాధరణ లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిని తిరుపతయ్య ఆధ్వర్యంలో 100కుటుంబాలు ఆధివారం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.... 9 తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10/10 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతి నెల రూ. 2,500లు ఆర్ధిక సహాయం అందివ్వడంతో పాటు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం



సౌకర్యం కల్పిస్తుందన్నారు. రైతు భరోసా పతకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా రూ. 15వేలు ఆర్ధిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12వేలు ఆర్ధిక సహాయం, వరి పంటకు రూ. 500లు బోనస్ ఇస్తుందన్నారు. గృహ జ్యోతి పతకం ప్రతి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ సమకూరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ. 5లక్షలు ఆర్ధిక సాయం ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం అందజేస్తుందన్నారు. యువ వికాసం పథకం క్రింద విద్యార్థులకు రూ. 5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయూత పథకం కింద అర్హులైన వారికి నెలకు రూ. 4వేలు పింఛను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మోడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, కోటి అప్పారావు, గుగులోతు శ్రీనునాయక్, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నర్సయ్య తిరుమలరావు, జక్కుల కుమారి, కబీర్, తాల్లూరి అప్పారావు, మర్రి సాయి, కందుల ఆనందరావు, నూకల మోహన్‌రావు, నాగేశ్వరరావు, వళ్లపిన్ని కృష్ణమూర్తి, తోటకూరి కృష్ణయ్య, వరికొల్లు వీరభద్రం, ఆది, సపావట్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి అభ్యర్థిని గెలిపించాలి

కారేపల్లి, నవంబర్ 5, (ప్రభాతవార్త) :

టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి అభ్యర్థిని గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంర్ ఆదివారం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిన్నమండంపల్లి పంచాయితీ చిన్నమడం పల్లి , కొత్తూరుతండా, మోకాళ్ళవారిగుంపు, లాల్‌తండా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ వరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఉన్నం వీరేందర్, సుడిగాలి బిక్షమయ్య, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, దొంకెన రవీందర్, పప2ల వెంకటేశ్వర్లు, రమేష్, సర్పంచ్‌లు మొగలి ఆదినారాయ ణ, బానోత్ కుమార్, ఎండి హనీఫ్, భూక్యా రాంకిషోర్‌నాయక్, జడల కళ్యాణ్, గుగులోత్ హారు, బానోత్ రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బానోత్ రూప్ల, బానోత్ హుస్సెన్, జిగట ముత్తయ్య, సోది కోటేశ్వరరావు, ధరావత్ రాజు, ధరావత్ హాథిరాం, కెలోత్ రాందాస్, బచ్చల కోటేశ్వరరావు, కోర్స పగడయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి తీతకు కూలీల కొరత

కామేపల్లి,నవంబర్ 5, (ప్రభాతవార్త) :



కామేపల్లి మండలంలో రైతులు సాగు చేసిన పత్తి పంటకు కూలీల కొరత ఏర్పడింది. మండల వ్యాప్తంగా రైతులు వందలాది ఎకరాలలో పత్తి పంటను సాగు చేశారు. అయితే పత్తి తీసేందుకు కూలీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే పత్త తడిసిపోయి నల్లబడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో...ఉత్కంఠ వీడేది ఎప్పుడో

## దామోదర్‌రెడ్డా! పటేల్ రమేష్ రెడ్డా?

### అయోమయంలో కార్యకర్తలు

పెన్‌పహాడ్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పారంభమైన అప్పటి నుండి సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో అని పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఎదురుచూపులే మిగిలాయి. ఎమ్మెల్యే టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి ఒకవైపు ఎదురు చూస్తుండగా మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అదిష్టానం తనకే సీటు కేటాయిస్తుందని ఎదురుచూస్తున్నారు. ఇరువురి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండగా ఏఐసీసీ అదిష్టానం ఇప్పటికే రెండు దాపాలుగా కొంతమందికి అభ్యర్థులకు బీపామ్ కోసం సీట్లు కేటాయించడం జరిగింది. మూడోసారి మరో 19 అబ్యర్తుల స్థానాలకు సీట్లు కేటాయించాల్సి ఉండగా రోజుకు రోజు రేపు మాకు అంటూ కార్యకర్తలకు తనకంటే తనకే నని ఇరువురు పోటీలు ఉన్న అభ్యర్తులు ఎదురుచూస్తుండగా గతంలో నాగులు మార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేసిన దామన్నకే ఈసారి కూడా తనకే సీటు దక్కుతుందని రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి కార్యకర్తలు నాయకులు చెప్తుండగా పోయిన ఎన్నికల్లోనే సీటు దక్కుతుందని ఆశించిన పటేల్ రమేస్‌రెడ్డి అప్పుడు సీటు దక్కకపోవడంతో పాటు ఇప్పుడు టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డికి సన్నిహితుడు కావడంతో ఈసారి సీటు పటేల్‌కే దక్కుతుందని ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకులు చెప్తున్నారు. గత నెల 22 నుండి సూర్యాపేట కాంగ్రెస్ అబ్యర్థి ఎవరోనని ఎదురుచూస్తున్న కార్యకర్తలకు ఇంకా నిరాశే మిగిలింది బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల అబ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా ఈ నెల 3 నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో ఉత్కంఠ వీడేది ఎప్పుడు సీటు ఎవరికి దక్కునుందోనని కార్యకర్తలు అయోమయాలు పడ్డారు. ఇకనైనా కాంగ్రెస్ అదిష్టానం ఈ ఉత్కంఠకుక తెరదింపి వెంటనే అభ్యర్థిని ప్రకటించాలని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## ఖో ఖో బాలికల జట్ల ఎంపికలు



కల్లూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు ఖమ్మం జిల్లా బాలికల జట్టును ఆదివారం కల్లూరు మినీ స్టేడియం గ్రౌండ్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి 107 మంది బాలికలు పాల్గొన్నారు. ఇక్కడ



అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు 15 మందిని ఎంపిక చేశారు. వీరు ఈ నెల 15, 16, 17 తేదీలలో మెదక్ జిల్లా తూంపురం నందు 33 రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజిఎఫ్ ట్రస్ట్ చైర్మన్ రంగారావు, నరసింహారావు, హెడ్మాస్టర్ పీహెచ్. శ్రీహరి, మాటూరు మధుర, మండల వ్యాయామ ఉపాధ్యాయుడు సీహెచ్. కృష్ణయ్య, రాము, సత్యనారాయణరెడ్డి, కె. రాధాకృష్ణ, పి.కవిత, రమాదేవి, ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరి పసుపులేటి వీరరాఘవయ్య తదితరులు వచ్చిన క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించారు.




## మాజీ జట్పిటిసి తూముకు పలువురు నివాళులు



తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త

మాజీ జట్పిటిసి తూము వెంకటేశ్వరరావు మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. తూము వెంకటేశ్వరరావు దివంగత మాజీ మంత్రి శీలం సిద్దారెడ్డికి ప్రధాన అనుచరుడిగా కొనసాగారు. తూము వెంకటేశ్వరరావు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. వెంకటేశ్వరరావు ఎంతో సౌమ్యుడిగా ఉండే వారని పలువురు కొనియాడారు. వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పలువురు నివాళులు...

వెంకటేశ్వరరావు మృతదేహాన్ని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జక్కంపూడి కృష్ణమూర్తి, సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, వైరా జట్పిటిసి నంబూరి కనకదుర్గ, దుండేటి వీరారెడ్డి, మియాపూర్ ఏసిపి పూనాటి నరసింహారావు, పిఆర్‌టియు జిల్లా నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, రసమయి కళా సమితి అధ్యక్షులు రావుల గోపిగౌడ్, పూనాటి పిచ్చయ్య, పూనాటి రామారావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పోలింగ్ బూత్‌లో గరిష్టంగా 1400 మంది ఓటర్లే ఎందుకంటే?

చిట్యాల రూరల్, ప్రభాతవార్త:

ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు తెలుసుకోవాల్సిన చాలా విషయాలు ఉంటాయి. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్ ఒకదానికొ కటి అనుసంధానంగా పని చేస్తాయి. ఇందులో ఈవీఎంల పాత్ర ప్రధానమైనది. ప్రతి పోలింగ్ బూత్‌లో గరిష్టంగా 1400 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూస్తారు. ఎందుకు ఈనెంబర్‌ను పరిమితం చేస్తారంటే ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియలో వినియోగిస్తున్న ఈవిఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లకు అనుసంధానించి ఉండే వీవీ ప్యాట్‌లో థర్మల్ పేపర్‌ను పొందు పరుస్తారు. ఈపేపర్ 1500 స్లిపులను మాత్రమే ముద్రించగలుగుతుంది. 25.5ఓల్ట్స్ బ్యాటరీతో పనిచేసే వీవీప్యాట్‌లో ఓటు ఎవరికి వేసిందనేది డిస్‌ప్లేలో కనిపిస్తుంది. ఇందులో వంద వరకు పేపర్ స్లిపులు పోలింగ్ రోజు మాక్ పోలింగ్ ప్రక్రియకు ఉపయోగిస్తారు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరి ష్టంగా 1400 మంది ఓటరు మాత్రమే ఉండేలా ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకుటుంది.

## ప్రచారాన్ని ముమ్మరం చేసిన ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న సండ్ర వెంకట



వీరయ్య ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆదివారం తల్లాలోని బుడగ జంగాల గృహాల వద్ద, గౌడ బజార్, ముస్లిం బజార్, ఎన్టీఆర్ కాలనీ, తల్లాడ ఎస్సీ కాలనీల్లో విభజించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్రకు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపు ఖాయం.. మెజార్టీ కోసమే పోటీ

### - రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష- తెలంగాణ ప్రతి బిడ్డకు సంక్షేమ పథకం

నేరేడుచర్లటౌన్ ప్రభాతవార్త

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమని మెజార్టీ కోసమే పోటీ అని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానం పూడి సైదిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన శనివారం నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల హుజూర్‌నగర్‌లో జరిగిన ముఖ్యమంత్రి ఆశీర్వాద సభకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తే తన గెలుపు ఖాయం అయిందనడానికి నిదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరి సుఖదుఖాల్లో భాగస్వామినయ్యానని ప్రతినిత్యం ప్రజల మధ్య నే ఉంటూ పని చేస్తున్నట్లు హుజూర్‌నగర్‌లో తన కార్యాలయం తలుపులు ఎల్లప్పుడు ప్రజల కోసమే తెరిచి ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ జీవితబీమా, రైతుబంధు రూ.10 వేల నుండి రూ.16వేలకు పెంపు, రైతుబంధు, గృహలక్ష్మి, అన్ని పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్టీలో ఇప్పటికే రూ.70 కోట్ల పనులు జరుగుతున్నట్లు మరో రూ.30కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం మన పాలన మనమే చేసుకునే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. హుజూర్‌న గర్ నియోజకవర్గంలో ప్రతి రంగాన్ని 4 సంవత్సరాలలో రూ.4 వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు ప్రజలందరికీ ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే అవగా హన ఏర్పడిందని పేర్కొన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర పథకాలు అ మలు చేయడంలో అగ్రగామిగా ఉందన్నారు. అనంతరం పట్టణంలో పలు వీధుల్లో, దుకాణాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎల్లారం గ్రామానికి చెందిన కాం గ్రెస్ పార్టీ నాయకుడు దుండిగల అంజయ య్య బిఆర్ఎస్‌లో పార్టీలో చేరగా ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. మొదట స్థానిక ప్రధాన కూడలి వద్ద నుండి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మహిళలు భారీ సంఖ్యలో డప్పు చప్పుళ్లతో కోలాటాల ప్రదర్శనతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొణతం సత్యనా రాయణరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, చందమల్ల జయబాబు, లకుమల్ల జ్యోతిభిక్షం, తాళ్లూరి లక్ష్మినారాయణ, శ్రీధర్, దొండపాటి అప్పిరెడ్డి, చిత్తలూరి పెద్ద సైదులు, శాఖమూరి శ్రీకాంత్, అనంత శ్రీనివాస్‌గౌడ్, గుర్రం మార్కండేయ,యామిని

# డిజిటల్ లావాదేవీలపై నిఘా-బ్యాంకు ఖాతాలపై నజర్

చిట్యాల రూరల్, ప్రభాతవార్త:

ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పేటిఎం, ఫోన్‌పే, గూగుల్‌పే లతో పాటు పలు రకాల యూపిఐ యాప్స్ ద్వారా నగదు పంపిణీ జరుగుతుంది. ఇది పట్టణాల్లోనే కాకుండా గ్రామస్థాయిలోనూ ఎక్కువగా సాగుతోంది. ఎన్నికల ప్రచారం ప్రారంభంకావడంతో ఓటర్లను ప్రలోభపెట్టడానికి రాజకీయ నాయకులు వివిధ మార్గాలలో తమ ప్రయత్నాలు ప్రారంభించారు.

డబ్బు మద్యంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు రాజకీయ నేతలు వేస్తున్న ఎత్తుగడలను అడ్డుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రచారం ప్రారంభంకావడంతో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు చేతులు మారుతుంది. జిల్లాలో పోలీస్‌లు చేపట్టే తనిఖీలలో రోజు ఎక్కడో చోట సరైన ఆధార పత్రాలు లేని డబ్బులను స్వాదీనం చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్ది పోలీస్‌ల తనిఖీలు మరింత విస్తృతమైతే డబ్బుల తరలింపు కష్టతరం కానున్న నేపథ్యంలో ముఖ్య నేతలకు, ఓటర్లకు బ్యాంకు ఖాతాలకు నగదు నేరుగా పంపిణీ చేస్తే దొరికిపోతామని భావించే నాయకులుడిజిటల్ విధానంను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు నిఘా పెట్టారు.

ఈ వ్యాలెట్‌లో రూ.5లక్షల వరకు జరిగే లావాదేవీల ఖాతాలపై ఆదాయ పన్ను శాఖ ఆరాతీస్తోంది. పెద్ద మొత్తంలో ఈ తరహా లావాదేవీలు జరిగే ఆయా ఖాతాదారులనుంచి వివరణ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, వారి బంధువులు, స్నేహితులు బ్యాంకు ఖాతా వివరాలు నివేదించాలని ఇప్పటికే ఎన్నికల సంఘం కోరింది.

# తెలంగాణాలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యం: పొంగులేటి, తుమ్మల

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు తెలంగాణ ప్రతి బిడ్డ గుండె పరితపిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ అరాచక పాలన అంతానికి సమయం ఆసన్నమైందని మాజీ పార్లమెంట్ సభ్యులు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు క్రాస్ రోడ్డు ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పొంగులేటి తుమ్మల పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రతి బిడ్డ గుండె పరితపిస్తున్నదని అన్నారు. ప్రతి బూత్ సభ్యులు సమయం తక్కువ ఉండటంతో ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మోసం చేసి రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు సాగనంపాలని కేసీఆర్‌ను గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై 25రోజులు కష్టపడాలని అన్నారు. పాలేరులో కాంగ్రెస్ హస్తం మీద గెలిచి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కందాళ ఉపేందర్‌రెడ్డి 5సంవత్సరాల కాలంలో తట్టెడు మట్టి కూడా పాలేరులో పోయలేదని విమర్శించారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సర్పంచులు,ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు వివిధ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎప్పుడు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, చావా శివరామకృష్ణ, రామసహాయం, నరేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్, పార్లమెంట్ ఇన్‌చార్జీ రెహానాబేగం, రాష్ట్ర మహిళ నాయకురాలు స్వర్ణకుమారి, నిరంజన్‌రెడ్డి, రామసహాయం అరవిందరెడ్డి,మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.









## పాలేరు గడ్డపై కాషాయ జెండా ఎగరటం ఖాయం... అభ్యర్థి నున్నా రవికుమార్

**తిరుమలాయపాలెం, నవంబర్ 5, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాధనాన్ని ప్రాజెక్టుల పేరుతో దండుకుంటున్నారని, రాష్ట్రంలో దేశంలో బీజేపీ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని బీజేపీ పార్టీ అభ్యర్థి నున్నా రవికుమార్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బీజేపీ అధిష్టానం నా మీద ఎంతో నమ్మకంతో పాలేరు టికెట్ కేటాయించినందుకు బీజేపీ అధిష్టానానికి రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ ప్రభుత్వం ప్రపంచ దేశాలనే భారతదేశాన్ని మేకిన్ ఇండియాపేరుతో ఆధునిక సంస్థలను నెలకొల్పి యువతకు ఎన్నో అవకాశాలు కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రూ. వేల కోట్లు అభివృద్ధి కేటాయించిన రూ. వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతులకు, పేద ప్రజలకు న్యాయం జరగాలంటే బీజేపీ ప్రభుత్వం ఆదరించాలని5 కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రలోభాలకు లొంగకుండా యువతీ యువకులు కాషాయ జెండాను ఆదరించి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. పాలేరులో బీజేపీ కాషాయ జెండా ఎగరటం ఖాయమని ఆయన అన్నారు.

## కమ్యునిస్టులు లేని చట్టసభలు విగ్రహాలు లేని దేవాలయాలు





**నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

కమ్యునిస్టులు లేని చట్టసభలు విగ్రహాలు లేని దేవాలయాల వంటివని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నేలకొండపల్లి, కొత్తకొత్తూరు గ్రామ సిపిఎం కమిటీల ముఖ్యకార్యకర్తల సమావేశం ఆపార్టీ మండల నాయకుడు రావెళ్ళ అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలలో అవకాశవాద, డబ్బు రాజకీయాలు యదేశ్చగా సాగుతున్నాయని, వాటిని వ్యతిరేకిస్తూ మతోన్మాద శక్తులను ఓడించాలని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఆయన చెప్పారు. ఈ నెల 9వ తేదిన జరిగే సిపిఎం అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా సిపిఎం శ్రేణులను తరలించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, నాయకులు కూచిపూడి శ్రీదేవి, కేవి చారి, కొలికపొంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కందాళ గెలుపు కోసం కూతురు దీప్తి పిండిప్రోలులో ఇంటింటా ప్రచారం



**తిరుమలాయపాలెం, నవంబర్ 5, ప్రభాతవార్త :**

పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కూతురు దీప్తి ఆదివారం పిండిప్రోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిండిప్రోలు గ్రామంలో అడుగడుగునా కుంకుమ హారతి ఇచ్చి నీరాజనం పలికారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందరికీ అందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కందాళ ఉపేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోని ప్రతి ఒక్కరికి వివరించి చెప్పారు. మీకు నిత్యం అందుబాటులో ఉంటూ మీకు సేవ చేసుకుంటున్న ఉపేందర్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దీప్తి కోరారు. ప్రతి ఒక్కరి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, తాత రవీందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ దూదిమట్ల శ్రీనివాస్, చామకూరి కిరణ్, నాతి సత్యనారాయణ, పప్పుల తిరపయ్య, చామకూరి వెంకట్, పులుగుజ్జు మహేష్, పదముత్తు ప్రసాద్, ఐలపొంగు వెంకన్న, గోపోజి నాగరాజు, దాదే రాము పాల్గొన్నారు.

## 8న యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం

**కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు.ఈ నెల 8న పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని యాదవ కురుములు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు.యాదవ, కురుములు,ప్రముఖులు, బాధ్యులు పాల్గొన్న సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ. రాష్ట్రంలో 18శాతం ఉన్న కురుమ యాదవులను రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా ఎదగకుండా గొర్రెలు కాముకునే వృత్తికే పరిమితి చేసి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, లోడిగ వెంకటరమణ, బుర్రి వీరభద్రం, బుర్రి కృష్ణ, మెండెం వెంకటేష్, ఎర్రబోయిన వీరభద్రం, బుర్రి ప్రవీణ్, బుర్రి సురేష్, రెడ్డబోయిన నవీన్, మాదరపోయిన శ్రీనివాసరావు, యాదాల లింగయ్య, జంగా రామారావు,ఎర్రబోయిన నర్సయ్య, చిలకల లింగయ్య, జడ వినయ్, దోతి యాకూబ్, ఆదెపు నాగేశ్వరరావు, పల్లెబోయిన శ్రీనివాసరావు, శీలం లచ్చయ్య, భారీ వీరభద్రం, మార్గం మధు, ధోతి వెంకన్న, జంగిలి వెంకటనారాయణ, దోతి నాగేంద్ర, బుర్రి కృష్ణ, కన్నెబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం



**నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయమే టిడిపి శ్రేణులకు శిరోధార్యమని, ఆమేరకు టిడిపి శ్రేణులు పని చేయాలని తెలుగుదేశం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు మండల టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ టిడిపి అధిష్టానం నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు, మండల టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, పావులూరి వెంకటేశ్వరరావు, తలశిల గోపాలరావు, కుక్కల ఆనందరావు, తాటికొండ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడుగా కందికొండ



**నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడుగా కందికొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం గౌతమీ పాఠశాల నందు పట్టణ మున్నూరుకాపు సంఘం సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఉపాధ్యక్షుడుగా గుండా బ్రహ్మం, ప్రధాన కార్యదర్శిగా బ్రమ్మారపు ఉదయ్‌భాస్కర్, సహాయ కార్యదర్శిగా తోట నర్సింహరావు, కోశాధికారిగా తోట భాను, కమిటీ సభ్యులుగా ఏనుగుల శ్రీను, చిట్టెంశెట్టి వెంకటేశ్వర్లు, కందికొండ సాయివివేక్ , చిట్టెంశెట్టి ఉదయ్ భాస్కర్‌లు ఎన్నికైనారు. అలాగే, మున్నూరుకాపు పట్టణ యూత్ కమిటీ అధ్యక్షుడుగా మర్రి శివ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, కనపర్తి నాగేంద్రరావు, మానుకొండ దుర్గారావు, ఆకుల వెంకయ్య, కనపర్తి నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, చిట్టెంశెట్టి రాంబాబు, సాగి నాగేశ్వరరావు, కందికొండ శ్రీనివాసరావు, తోట శ్రీను, బాజా రామకృష్ణ, పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

ఈ నెల 6వ తేదిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధి లోని ముదిగొండ మండలం లోని సువర్ణాపురం-లక్ష్మీపురం నందు గల ఉషశ్రీ కాటన్,జిన్నింగ్ మిల్లు నందు సిసిఐ వారు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాకు రూ.7020లు (8శాతం తేమ) చెల్లించనున్నట్లు ఆయన చెప్పారు. 8 నుండి 9శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే సిసిఐ వారు కొనుగోలు చేయనున్నారు. పత్తిని కొనుగోలు కేంద్రంకు తీసుకు వెళ్ళే రైతులు తమ వెంట ఆధార్‌కార్డు జిరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తెలిపే జిరాక్స్‌కాపీ తీసుకు వెళ్ళాలని ఆయన తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లకు టెండర్‌లు ఖరారు !

**-మొత్తం ఏర్పాట్లుకు అయ్యే ఖర్చుపై అధికారుల అంచనా రూ.77,42,500**
**-రూ.66,66,325లకు గుత్తేదారుల వద్ద నుండి దరఖాస్తుల ఆహ్వానం**
**-రూ.60,09,111లకు టెండర్లు ఖరారు**
**-వివరాలు వెల్లడించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో డిశంబర్ 12,2023 నుండి జనవరి 02,2024 వరకు జరిగే శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల ఏర్పాట్లకై గుత్తేదారుల టెండర్లు ఖరారు అయ్యాయి. ఈ మేరకు వీటికి సంబంధించిన వివరాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. దేవస్థానం ఆవరణంలోని నిత్యకళ్యాణ (బేడా) మండపం, వైకుంఠ ద్వారం,గోశాల తదితర వాటికి పంచ రంగులు పెయింటింగ్‌కై అధికారులు రూ.8,77,000లు అంచనా వేసి రూ.7,33,326లకు గుత్తేదారులను టెండర్‌లకు ఆహ్వానించగా 25.40 శాతం తగ్గింపుతో రూ.5,47,061లు గుత్తేదారుడు టెండర్‌ను దక్కించుకున్నాడు. అదేవిధంగా ప్రధాన ఆలయ ప్రాంతానికి పెయింటింగ్‌కై అధికారులు రూ.8,50,000లు అంచనా వేసి రూ.7,08,473లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 27 శాతం తగ్గింపుతో రూ.5,17,185లకు టెండర్‌ను దక్కించుకున్నారు. ఫైర్ క్రాకర్స్ సరఫరా, కాల్చుడంకు రూ.6,18,000లకు అధికారులు అంచనా వేసి రూ.5,15,790లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 5 శాతం తగ్గింపుతో రూ.4,90,001 లకు టెండర్‌ను దక్కించుకున్నారు. అద్దె ప్రాతిపదికన యాత్రికులకు ఎం.ఎస్ పైప్ పెండాయిస్ సౌకర్యాలను



అందించడం కొరకై అధికారులు రూ.5,50,00లకు అంచనా వేసి రూ.4,62,164లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 4.67 శాతం తగ్గింపుతో రూ.4,40,600లకు టెండర్‌ను దక్కించుకున్నారు. అదేవిధంగా వెదురు చాపలతో పెండల్స్ ఏర్పాటు చేయడం మరియు తొలగింపుకై అధికారులు రూ.4,74,000లకు అధికారులు అంచనా వేసి 3,95,463లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 0.05 శాతం తక్కువతో రూ.3,95,265లకు టెండర్‌ను దక్కించుకున్నారు. దుమ్ముగూడెం మండలం లోని దేవస్థాన అనుబంధ ఆలయమైన పర్ణశాల దేవాలయ ప్రాంతానికి పెయింటింగ్‌కు అధికారులు రూ.4,70,000లకు అంచనా వేసి రూ.3,93 ,212లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 12 శాతం తక్కువ పాడి రూ.3,46,027లకు టెండర్‌ను దక్కించుకున్నారు. అద్దె ప్రాతిపదికన వస్త్ర అలంకరణ మరియు వేదికను అందించడానికి అధికారులు రూ.4,68,000లకు అంచనా వేసి రూ.3,77,855లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 1.50 శాతం తక్కువ పాడి రూ.3,72,187లకు టెండర్ దక్కించుకున్నారు. అద్దె ప్రాతిపదికన ప్లైవుడ్ ఆర్చ్ గేట్‌ల ఏర్పాటు మరియు తొలగింపుకై రూ.2,52,000లకు అధికారులు అంచనా వేసి రూ.2.03,500లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 2 శాతం తక్కువ పాడి రూ.1,99,430లకు టెండర్‌ను దక్కించుకున్నారు. గోదావరి ఘాట్ ప్రాంతానికి పెయింటింగ్‌కై అధికారులు రూ.2,30,000లు అంచనా వేసి రూ.1,88,431లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 16.20 శాతం తక్కువ పాడి రూ.1,57,905లకు టెండర్ దక్కించుకున్నారు. ఎల్‌ఈడీ స్క్రీన్‌ల అమరిక, మొబైల్ ఎల్‌ఈడీ వ్యాన్ ఏర్పాటుకై రూ.3,37,000లకు అధికారులు అంచనా వేసి రూ.2,80,000లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 26 శాతం తక్కువ పాడి రూ.2,07,200లకు టెండర్‌ను దక్కించుకున్నారు. తాత్కాలిక ప్రధాన ఆలయం వద్ద లైటింగ్ ఏర్పాటుకై అధికారులు రూ.5,44,000లు అంచనా వేసి రూ.4,50,430లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 15.30 శాతానికి తక్కువ పాడి రూ.3,81,514లకు టెండర్‌ను దక్కించుకున్నారు. పర్ణశాల ఆలయంలో కళ్యాణ మండపం, గోదావరి ఘాట్ ప్రాంతానికి తాత్కాలిక ప్రకాశం ఏర్పాట్లుకై అధికారులు రూ.7లక్షలు అంచనా వేసి రూ.5,85,161లకు గుత్తేదారులను టెండర్‌కు ఆహ్వానించగా 0.5 శాతానికి తక్కువ పాడి రూ.5,82,235లకు టెండర్‌ను దక్కించుకున్నారు. పూలు, పూలదండలు సరఫరా చేయడానికి అధికారులు రూ.5,47,500లకు అధికారులు అంచనా వేయగా వారు అంచనా వేసిన ధరకే టెండర్ ఖరారైంది. అదేవిధంగా వాల్ పోస్టర్‌లు, కరపత్రాలు, ఆహ్వాన కార్డుల ముద్రణకు రూ.2,05,000లకు, ర్యాంపు నిర్మాణం మరియు తొలగింపుకు రూ.2లక్షలు, పబ్లిక్ అడ్రస్ సిస్టంకు రూ.70వేలు, ఫ్లెక్సీలు ప్రింటింగ్, ఫిక్సింగ్, డిజైనింగ్‌కు రూ.70వేలు, హంస వాహనం మరమ్మత్తులు, లేబర్ ఛార్జీలకై రూ.2,80,000లు అధికారులు అంచనా వేయగా అదే ధరలకు టెండర్‌లకు ఖరారయ్యాయి. శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల ఏర్పాట్లకై గుత్తేదారుల టెండర్లుకై అధికారులు మొత్తం రూ.77,42,500లు అంచనా వేయగా టెండర్‌ను రూ.66,66,325లకు ఆహ్వానించగా రూ.60,09,111లకు టెండర్లు ఖరారైనట్లు తెలియజేశారు.



## రామయ్య సేవలో శ్రీశ్రీశ్రీదేవనదారామానుజ జీయర్‌స్వామి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం శ్రీశ్రీశ్రీ దేవనదా రామానుజ జీయర్‌స్వామి వారు దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో మేళతాళాలు నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. శ్రీస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.

## తెలంగాణ సీపీఎం అభ్యర్థుల జాబితా రిలీజ్

**14 మందితో తొలిజాబితా**
**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుంచి పోటీ**

**ఖమ్మం, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల వేళ రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిన్న మొన్నటి వరకు కలిసి పోటీ చేయాలనుకున్న కాంగ్రెస్, సీపీఎం పార్టీల మధ్య పొత్తు చెడింది. సీట్ల కేటాయింపుపై ఇరు పార్టీ మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సీపీఎం కీలక నిర్ణయం తీసుకుంది. తాము అడిగిన స్థానాలు ఇచ్చేందుకు కాంగ్రెస్ విముఖత వ్యక్తం చేయడంతో ఇచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు ఆదివారం 14 మందితో కూడిన తొలిజాబితాను పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విడుదల చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుంచి సీపీఎం అభ్యర్థులు బరిలో నిలవనున్నారు. అందులో పాలేరు నుంచి తమ్మినేని వీరభద్రం బరిలోకి దిగుతుండగా, ఖమ్మం నుంచి ఎర్రా శ్రీకాంత్,








సత్తుపల్లి నుంచి మాచర్ల భారతి, అశ్వారావుపేట నుంచి పిట్టల అర్జున్, మధిర నుంచి పాలడుగు భాస్కర్, భద్రాచలం నుంచి కారం పుల్లయ్య, వైరా నుంచి భూక్యా వీరభద్రం పోటీ చేయనున్నారు.

## రామనామంతో మారుమోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం,మహాపట్టాభిషేకం**
**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారావలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరి త్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామివారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వ హణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్య నిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాం తాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్ర త్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వల న పాద చారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# సీపీఐ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలి

**- కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, నవంబర్ 5 – ప్రభాతవార్త:**

రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను దేశంలో బీజేపీని గద్దెదింపి రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకునేందుకు సీపీఐ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని సీపీఐ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి విస్త్రత జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన మాటల గారెడీతో




ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగించాడని, ఆయన మాటలు రాష్ట్ర ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలకు అడుగడుగునా అన్యాయం చేశాడని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, గృహలక్ష్మీ పథకం, దళిత, బీసీ మైనార్టీ బందు, అర్హులైన పేదల దరిచేరకలేదని, అరకొరగా అమలు చేసిన ఈ పథకాలు గులాబీ నేతల జేబులు నింపే పథకాలుగా నిలిచాయన్నారు. నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధి మినహా కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. నియోజకవర్గంలో ఎర్రజెండా గెలుపును అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని స్పష్టం లేదన్నారు. సాబీర్‌పాషా, బండెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీ కుమారి, దుర్గారాశి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, వీరస్వామి, వంగా వెంకట్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.